
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.


RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 56 విశాఖపట్నం, 05 డిశంబరు 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు సర్వం సిద్ధం





. ముఖ్యమంత్రి జగన్‌తాజా పరిస్థితులపైన అధికారులతో సమీక్షించారు. కీలక ఆదేశాలు ఇచ్చారు. అత్యవసర ఖర్చులు కోసం ప్రతి జిల్లాకు రూ.2 కోట్లు నిధులు విడుదల చేసారు. ఖరీఫ్ పంటల కాపాడుకోవడం ప్రధానమని చెప్పారు. కలెక్టర్లు,ఎస్పీలు, ప్రభుత్వ యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగడానికి వీలులేదని సీఎం స్పష్టం చేసారు. ప్రభావిత జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించారు.

**చర్యలు వేగవంతం చేయండి:**మిచౌంగ్ తుపాన్ పట్ల ప్రభుత్వ యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉంటూ సీరియస్‌గా ఉండాల్సిన అవసరం ఉందని సీఎం జగన్ ఆదేశించారు. తుపాను దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి ఎనిమిది మంది జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బాపట్ల సమీపంలో రేపు సాయంత్రం తీరందాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారని వివరించారు. గంటకు 110 కి.మీ. వేగంతో గాలులు వచ్చే అవకాశం ఉండటంతో మరింత అప్రమత్తత అవసరం అని హెచ్చరించారు. ఎలాంటి ప్రాణనష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందని స్పష్టం చేసారు. పశువులకూ ఎలాంటి ప్రాణనష్టం రాకూడదన్నారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు.

**సాయం పెంచండి:**తుపాను ప్రభావం ఉన్న ప్రాంతాలనుంచి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. 308 శిబిరాల ఏర్పాటుకు గుర్తించామని, అప్పటివరకూ 181 తెరిచామని అధికారులు వివరించారు. అవసరమైన చోట వెంటనే శిబిరాలను తెరిచి ప్రజలను అక్కడకు తరలించాలని సీఎం సూచించారు. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ టీమ్స్ 5, ఎస్డీఆర్ఎఫ్ టీమ్స్ 5 కూడా ఉన్నాయని చెప్పారు. సహాయక శిబిరాల్లో వచ్చే ప్రజలకు మంచి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ రూ.1000 లేదా కుటుంబానికి గతంలో మాదిరిగా కాకుండా రూ.500 పెంచి రూ.2500ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్యాంపులకు రాకుండా,ఇళ్లలోకి నీళ్ళు చేరిన వారికి 25 కేజీల బియ్యం, కందిపప్పు, పామాయిల్, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు కిలోచొప్పున అందించాలని సూచించారు.

ప్రత్యేక అధికారుల

(మిగతా 2లో)

## విశాఖపట్నం రైల్వే జోన్‌పై పార్లమెంట్ లో జీవీఎల్ ప్రశ్న

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు అనేక దశాబ్దాలుగా విశాఖపట్నం మరియు ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజల ప్రధాన డిమాండ్ మరియు భావోద్వేగ సమస్య. విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు ప్రతిపాదనకు 2019 ఫిబ్రవరి 28న కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంతో ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

"కొత్త రైల్వే జోన్ ఏర్పాటు రైల్వే కార్యకలాపాల పరిమాణం మరియు స్కేల్‌కు సంబంధించి అనుకూలతను తెస్తుంది మరియు ఈ ప్రాంత ప్రజల నిరంతర డిమాండ్ మరియు ఆకాంక్షలను తీర్చడానికి కూడా ఉపయోగపడుతుంది", అని అప్పటి



భారత ప్రభుత్వ పత్రికా ప్రకటనలో తెలియజేసారు.

విశాఖపట్నంలో రూ.106 కోట్లతో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయాన్ని నిర్మించేందుకు రైల్వే బోర్డు గత నెలలో సమగ్ర అంచనాలను మంజూరు చేసింది. డిజైన్లు మంజూరైన

(మిగతా 2లో)

## 200 హమాస్ స్థావరాలపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు

హమాస్‌తో యుద్ధాన్ని పునఃప్రారంభించిన తర్వాత ఇజ్రాయెల్ దాడుల తీవ్రతను ఏ మాత్రం తగ్గించలేదు. దాదాపు 200 హమాస్ లక్ష్యాలపై వైమానిక దళం బాంబింగ్ చేసింది. ఐడీఎఫ్ దళాలు చేపట్టిన భూతల ఆపరేషన్‌కు మద్దతుగా ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది. దీనిపై ఐడీఎఫ్ స్పందిస్తూ.. తమ నెగెవ్ బ్రిగేడ్ గాజాలోని పలు హమాస్ స్థావరాలను ధ్వంసం చేసిందని పేర్కొంది. ముఖ్యంగా ఉత్తర గాజాలోని బెయిట్ హనౌన్‌లో ఉన్న ఓ పాఠశాలలో హమాస్ స్థావరాన్ని గుర్తించారు. దీనిని ఇజ్రాయెల్ దళాలపై దాడులకు వాడుతున్నట్లు చెప్పారు. ఆ స్కూల్ కాంప్లెక్స్‌లోనే దళాలు రెండు సొరంగాలకు చెందిన ద్వారాలను కనుగొన్నాయి. వీటిల్లో ఒక దానిలో ఇజ్రాయెల్ దళాల కోసం ఏర్పాటు చేసిన ట్రాప్‌ను గుర్తించి నిర్వీర్యం చేశారు .

క్షిపణులు, గన్స్‌తో సంచరిస్తున్న హమాస్ కార్లను తాము ప్రధానంగా లక్ష్యంగా చేసుకొన్నట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్ నౌకాదళం కూడా గాజా తీరంలో హమాస్ అబ్జర్వేషన్ పోస్టులే లక్ష్యంగా దాడులు చేసింది.

**హమాస్ చెరలో బందీ హత్య..**

బందీగా ఉన్న

(మిగతా 2లో)

## అర్జీల పరిష్కారం లో అలసత్వం పై కలెక్టర్ సీరియస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్నకు చెబుదాం (జెకెసి) కార్యక్రమంలో వచ్చిన అర్జీలు త్వరితగతిన పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున జిల్లా అధికారులను ఆదేశించారు. పరిష్కారమైన అర్జీలతో అర్జీదారుల సంతృప్తిస్థాయి పెరగాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జగనన్నకు చెబుదాం కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 150 మంది అర్జీదారులు తమ సమస్యలను తెలియజేస్తూ కలెక్టర్ కు వినతులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే జగనన్నకు చెబుదాం(జెకెసి) కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు.కావున జెకెసి కార్యక్రమంలో వచ్చిన వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చిన అర్జీలపై పరిమిత కాలంలోగా పరిష్కరిం చాలని సూచించారు. సకాలం లో పరిష్కారం కాని అర్జీలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు. పరిష్కారమైన అర్జీలతో అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందాలని స్పష్టం చేశారు. జిల్లాలో సంతృప్తి స్థాయి మరింత పెరగాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా అధికారులు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న జెకెసిలపై కూడా అధికారులు చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేసి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. జెకెసిలో వచ్చిన

(మిగతా 2లో)

## జిఎస్టీ చెల్లింపులకు నూతన విధానాలు



ఏపీలో పన్ను చెల్లింపు దారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో పన్నుల చెల్లింపు ప్రక్రియ మరింత సులభం చేస్తూ పన్ను చెల్లింపు దారులకు, వ్యాపారులకు అనుకూల వాతావరణాన్ని కల్పించే దిశగా వాణిజ్య పన్నుల శాఖ నూతన ఆవిష్కరణలు చేసిందని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రకటించారు. విజయవాడలో జ్ఞాన క్షేత్రం, కమర్షియల్ ట్యాక్స్ విజన్, మిషన్ వ్యాల్యూస్, 'జీఎస్టీ మిత్ర' లోగోను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆవిష్కరించారు.

రాష్ట్రంలో జీఎస్టీ చెల్లింపుదారులకు జీఎస్టీ నెట్ వర్క్, మొబైల్ నంబర్ నమోదుతో పన్నుదారులకు ఓటీపీ ఆధారంగా మరింత సులువుగా సేవలు అందించడంతో పాటు పన్ను చెల్లింపులు, ఆర్థిక సంవత్సరాల నివేదికలు సహా ఎన్నో సౌలభ్యాలు ఉన్నాయని ఆర్థికమంత్రి బుగ్గన తెలిపారు. రాష్ట్రంలో పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవల కోసం అత్యాధునిక సాంకేతికత వినియోగించి వాణిజ్య శాఖలో వినూత్న ఆవిష్కరణలు, విప్లవాత్మక సంస్కరణలు చేపట్టామని తెలిపారు. నిజాయితీగా పన్నులు కట్టే వినియోగదారుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

జీఎస్టీ ఎగవేతలను అరికట్టడంతో పాటు వ్యాపార, వాణిజ్య వర్గాలకు సేవలు అందుబాటులో ఉండేలా రాష్ట్రవ్యాప్తంగా 12 జీఎస్టీ సేవాకేంద్రాలను ఏర్పాటు చేశామని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ప్రత్యేకించి విజయవాడ నంబర్ 1 డివిజన్ లో మొదటి జీఎస్టీ సేవా కేంద్రం ప్రారంభించడం మైలురాయిగా భావిస్తున్నామన్నారు. కొందరు ఇన్‌కమ్స్ ఎగవేతలకు దొడ్డిదారులను ఎంచుకుంటున్నారని తద్వారా రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లుతోందన్నారు. జీఎస్టీ సేవా కేంద్రాల ద్వారా సులువుగా పన్నులు చెల్లించేందుకు, రిజిస్ట్రేషన్లకు ఆస్కారం ఉందని మంత్రి అన్నారు.

ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ నమోదు ప్రాజెక్టును ప్రారంభించడం ద్వారా నకిలీ

(మిగతా 2లో)

## రాష్ట్రంలో 667 కోట్లతో 31 డామ్‌ల పునరుద్ధరణ




ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఆనకట్టల పునరుద్ధరణ, అభివృద్ధి ప్రాజెక్ట్ కింద ఆంధ్రప్రదేశ్‌లో 667 కోట్లతో 31 డామ్‌ల పునరుద్ధరణకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు వెల్లడించారు. పార్లమెంటు సమావేశాల తొలిరోజు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు రాజ్యసభలో ఆయన సమాధానం ఇచ్చారు. ఇందులో ఆయన కీలక విషయాలు వెల్లడించారు.

రాష్ట్రంలో ప్రపంచ బ్యాంక్ నిధులతో పునరుద్ధరించబోయే ప్రాజెక్టు వివరాలను కేంద్రమంత్రి వెల్లడించారు. ఇందులో డ్రిప్ ఫేజ్ II కింద శ్రీశైలం, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్, రావాడ రిజర్వాయర్, ఎర్ర కాలువ, ఏలేరు రిజర్వాయర్, పంపా రిజర్వాయర్. గుండ్లకమ్మ రిజర్వాయర్, రాళ్లపాడు ప్రాజెక్టు, సోమశిల రిజర్వాయర్, తమ్మిలేరు ప్రాజెక్టులు ఉన్నాయి. అలాగే డ్రిప్ ఫేజ్ III కింద మరికొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి.

ఇందులో గొట్టా బ్యారేజీ, తాటిపూడి రిజర్వాయర్, కోనాం రిజర్వాయర్, ఆంధ్ర రిజర్వాయర్, పెద్దేరు రిజర్వాయర్, కొవ్వాడ కాలువ ప్రాజెక్టు, జీఎంటీ జల్లేరు రిజర్వాయర్, ఆవుకు

(మిగతా 2లో)

## కంటకాపల్లి వద్ద రికార్డు సమయంలో సబ్‌వే నిర్మాణం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వర్షం మరియు తదుపరి తుఫాను మిచాంగ్‌తో సహా వాతావరణ పరిస్థితులను సవాలు చేస్తున్నప్పటికీ వాల్టెయిర్ డివిజన్ ద్వారా ఒక ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ చేపట్టబడింది. లెవెల్ క్రాసింగ్ (నం. 477)ను తొలగించడానికి కంటకపల్లి వద్ద పరిమిత ఎత్తు సబ్‌వే నిర్మాణం ప్రాజెక్ట్‌లో భాగమైంది.

పరిమిత ఎత్తులో ఉన్న సబ్‌వే ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ రికార్డు సమయంలో నిర్మించబడింది. నిర్మాణ ప్రక్రియను డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ సౌరభ్ ప్రసాద్, ADRMలు మరియు ఇంజినీరింగ్ ట్రాక్షన్, మరియు సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు స్వయంగా పర్యవేక్షించారు. నిర్మాణం మెగా బ్లాక్‌లో భాగంగా ఉంది



మరియు వాల్టెయిర్ డివిజన్ లిమిటెడ్ హైట్ సబ్‌వేను విజయవంతంగా ప్రారంభించింది.

నిర్మాణం కట్ & కవర్ పద్ధతిలో జరిగింది మరియు మెయిన్‌లైన్ ట్రాక్‌ల క్రింద త్రవ్వకం మరియు బేస్ స్లాబ్‌లను ఉంచడం జరిగింది. లిమిటెడ్ హైట్ సబ్‌వే నిర్మాణం కోసం మెయిన్‌లైన్ ట్రాక్‌ల క్రింద ముందుగా నిర్మించిన బాక్స్‌లు ప్రారంభించబడ్డాయి.

భూమి మరియు బ్యాలస్ట్ యొక్క బ్యాక్‌ఫిల్లింగ్ కూడా త్వరగా జరిగింది.

ప్రాజెక్ట్ యొక్క ఉద్దేశ్యం లెవల్ క్రాసింగ్ నం. 477, భద్రత మరియు సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత మధ్యాహ్నానికే రైలు సర్వీసులు ప్రారంభమయ్యాయి. కట్ & కవర్ పద్ధతిని ఉపయోగించి లిమిటెడ్ హైట్ సబ్‌వే ప్రాజెక్ట్‌ను విజయవంతంగా పూర్తి చేయడానికి ఇంజనీరింగ్ నైపుణ్యం, భారీ యంత్రాల ఆపరేషన్ మరియు గణనీయమైన శ్రామికశక్తి సహకారం తో చక్కటి సమన్వయ ప్రయత్నం జరిగింది.

దీనికి ముందు, అంతకు ముందు రోజు, డిఆర్ఎం, ఎడిఆర్ఎంలు మరియు సీనియర్ అధికారులు ఆన్-సైట్ సమీక్షలు మరియు వివరణాత్మక ప్రణాళికను నిర్వహించారు, ముఖ్యంగా రాబోయే మైచాంగ్ తుఫానును దృష్టిలో ఉంచుకుని, మెగా బ్లాక్ యొక్క సురక్షిత బాధ్యతను నిర్ధారిస్తుంది. ఈ ఘనత సాధించిన బృందాన్ని డివిజనల్ రైల్వే మేనేజర్ అభినందించారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## అప్రమత్తం కావాల్సిన సమయం : సీఎం జగన్

నియామకం:గాలులు వల్ల, వర్షాల వల్ల గుడిసెల్లాంటివి దెబ్బతింటే వారికి రూ.10వేలు అందించాలన్నారు. విద్యుత్, రవాణా సౌకర్యాలకు అంతరాయం ఏర్పడితే వెంటనే యుద్ధ ప్రాతిపదికిన వాటిని సరిచేయాలని సీఎం జగన్ సూచించారు. తుపాను, వర్షాలు తగ్గాక పంటలకు జరిగిన నష్టంపై వెంటనే ఎన్యుమరేషన్ పూర్తిచేయాలన్నారు. తాను తుపాను బాధిత ప్రాంతాల్లో తిరుగుతాను, ప్రభుత్వం యంత్రాంగం పనితీరుపై అడిగి తెలుసుకుంటానని వెల్లడించారు. ఒక ఫోన్ కాల్ దూరంలో మేం ఉంటాం. ఏం కావాలన్నా వెంటనే అడగాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికిన నడవాలని చెప్పారు. రేషన్‌ను వారికి సకాలంలో సక్రమంగా అందించాలని నిర్దేశించారు.

### విశాఖపట్నం రైల్వే జోన్

తర్వాత కొత్త విశాఖ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణ పనులను ఈస్ట్ కోస్ట్ జోన్ అధికారులకు అప్పగిస్తూ రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది.

అయితే, నష్టపరిహారం కింద రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రైల్వే భూమికి బదులుగా విశాఖపట్నంలోని ముడిసర్లోవ ప్రాంతంలో ప్రతిపాదిత విశాఖపట్నం రైల్వే జోన్ హెడ్‌క్వార్టర్స్ ప్రధాన కార్యాలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 52 ఎకరాల భూమిని అప్పగించడంలో విపరీతంగా జాప్యం చేస్తోంది.

పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను తక్షణమే పరిష్కరించి, వచ్చే రెండు నెలల్లో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణాన్ని ప్రారంభించి, ఆ తర్వాత కొన్ని నెలల్లో విశాఖపట్నం ప్రధాన కార్యాలయంతో సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను ప్రారంభించాలని రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు.

### 200 హమాస్ స్థావరాలపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్ సైన్యం

యోనాతన్ సమరానో అనే యువకుడిని హమాస్ హత్యచేసినట్లు ఇజ్రాయెల్ దళాలు అతడి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశాయి. అతడి మృతదేహం ఇప్పటికీ హమాస్ ఆధీనంలోనే ఉందని పేర్కొన్నాయి. అక్టోబర్ 7న నోవా మ్యూజిక్ ఫెస్టివల్‌పై హమాస్ దాడి చేసిన సమయంలో ఇతడిని కిడ్నాప్ చేసింది. ఆ తర్వాత అతడు కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తాను ఒక ఇంట్లో బందీగా ఉన్నానని పేర్కొన్నారు. అనంతరం అతడితో సంబంధాలు తెగిపోయాయి. కొన్నాళ్లకు అతడితో పాటు ఉన్న మిత్రుల మృతదేహాలు బయటపడ్డాయి. అతడిని కూడా హమాస్ కాల్చేసినట్లు తర్వాత తెలిసింది.

**యుద్ధం తర్వాత గాజా పరిస్థితిపై చర్చించేందుకు..**

యుద్ధం తర్వాత గాజా పరిస్థితిపై చర్చించేందుకు అమెరికాకు చెందిన ఓ బృందం ఇజ్రాయెల్‌కు వెళ్లనున్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆధ్వర్యంలోని బృందం ఇజ్రాయెల్‌లోని కీలక అధికారులు, వెస్ట్‌బ్యాంక్‌లోని పాలస్తీనా అథారిటీ నేత మహమూద్ అబ్బాస్‌తో భేటీ కానున్నారు.

### పన్ను చెల్లింపుదారులకు నూతన విధానాలు

జీఎస్టీ రిజిస్ట్రేషన్లను అరికట్టగలుగుతామని ఆయన తెలిపారు. భారత దేశంలో ఈ సేవా కేంద్రాల పద్ధతి మూడు రాష్ట్రాలలో మాత్రమే ఉందని తెలిపారు. ట్యాక్స్ కట్టే వారిని దోపిడీదారులుగా కాకుండా వారితో ట్యాక్స్ ఎలా కట్టించాలో ఆలోచించాలన్నారు. ట్యాక్స్ కట్టే వారి వల్లే దేశం నడుస్తుందని ఆయన తెలిపారు. గతంలో మాదిరి పన్నులు ఎగ్గొట్టే వారిని పట్టుకోవడం కన్నా.. పన్ను వసూళ్లను సరళతరం చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు.

### 667 కోట్లతో 31 డామ్‌ల పునరుద్ధరణ

రిజర్వాయర్, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, భైరవానితిప్ప ప్రాజెక్టు, వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, గాజులదిన్నె సంజీవయ్య సాగర్ ప్రాజెక్ట్, అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, కోట్ల విజయభాస్కర రెడ్డి సుంకేసుల ప్రాజెక్టు, బ్రాహ్మణ సాగర్, వెలిగల్లు ప్రాజెక్టు, మైలవరం రిజర్వాయర్, చెన్నరాయస్వామి గుడి ప్రాజెక్టు, మిడ్ పెన్నార్ స్టేజ్ I, పెన్నా అహోబిలం ప్రాజెక్టు ఉన్నాయి.

కేంద్రం ఆమోదించిన మొత్తం 31 ప్రాజెక్టుల్లో సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్, శ్రీశైలం ప్రాజెక్టు, రైవాడ రిజర్వాయర్‌లకు సంబం ధించి రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరణ ప్రణాళి కలను రూపొందించి ఇప్పటికే ప్రపంచ బ్యాం కు ఆమోదం కోసం సెంట్రల్ వాటర్ కమి షన్‌కు సమర్పించినట్లు మంత్రి తెలిపారు. మిగిలిన ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టు స్క్రీనింగ్ టెంప్లేట్స్ తయారు చేయాల్సి ఉందని అన్నారు. డ్రిప్ ప్రోగ్రాం కింద పునరుద్ధరణ కోసం డామ్‌లను ఎంపిక చేసే బాధ్యత ఆయా రాష్ట్రాలు, ప్రాజెక్టును అమలు చేసే ఏజన్సీలదేనని మంత్రి తెలిపారు.

### అర్జీల పరిష్కారం లో అలసత్వం పై కలెక్టర్ సీరియస్

దరఖాస్తులను అదే రోజు పరిష్కరించాలని, లేనియెడల వారంతంలోగా అధికారులు పరిష్కరించబడాలని అన్నారు. తద్వారా ఎటువంటి కేసులు పెండింగులో ఉండబోవని వివరించారు. సోమవారం నిర్వహించిన జెకెసికి 150 విజ్ఞప్తులు అందాయి. ఇందులో 66 రెవిన్యూ శాఖకు, 37జివిఎంసి కు,17పోలీస్ శాఖకు, 30 ఇతర శాఖలకు వెరశి 150 వినతులు అందాయి. జిల్లా అధికారులు అందుబాటులో ఉండాలి జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహన్ కుమార్ మిచౌంగ్ తుపాన్ దృష్ట్యా జిల్లాలో నేడు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారని జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహనరావు అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జెకెసి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అనంతరం మాట్లాడుతూ రానున్న రెండు రోజులు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా అధికారులందరూ ఈ రెండు రోజులు జిల్లా కేంద్రంలోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సహాయక చర్యలు చేపట్టవలసిన శాఖాధిపతులు అవసరమైతే సంబంధిత చర్యలు చేపట్టేందుకు సంసిద్ధంగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏసిపి బాపూజీ, జివిఎంసి అదనపు కమీషనర్ వర్మ, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, డి.ఎల్.డి.ఓ పూర్ణిమాదేవి, జి.వి.ఎం.సి, పోలీసు, ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార యాత్ర పై సమీక్ష



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రేపు జరగబోయే వైస్సార్సీపీ సామాజిక సాధికార యాత్ర పై ఈరోజు మేజర్ పంచాయతీ కొత్తకోట పంచాయతీ కార్యాలయం వద్ద మండల వైస్సార్సీపీ కన్వీనర్ కంచిపాటి జగ్గారావు సమీక్షా నిర్వహించడం జరిగింది. వర్ష ప్రభావం కారణంగా రేపు జరగబోయే కార్యక్రమం వాయిదా వేయటం జరిగిందని తుఫాన్ కారణంగా ప్రజలు ఇబ్బంది పడకూడదని వాయిదా వేసినట్టు తెలియజేసారు.మరొక రెండు, మూడు రోజుల్లో సామజిక సాధికార యాత్ర కార్యక్రమం వివరాలు తెలియజేస్తామని జగ్గారావు తెలిపారు. ఈ సమీక్షలో గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, డీసీఎంఎస్ డైరెక్టర్ మరియు కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు గుమ్మడి సత్యదేవ్,జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కేదారి శెట్టి గున్నాజి,వైయస్ఆర్సీపీ ఉపాధ్యక్షులు శిలం శంకర్రావు, వైస్సార్సీపీ జిల్లా సోషల్ మీడియా కో -కన్వీనర్ దంట్ల నాగ సీత లక్ష్మి,మండల బిసి సెల్ అధ్యక్షులు బేతాపొందు, యూత్ లీడర్ శిలం కళ్యాణ్,ఎంపిటిసి మరియు పోరం కో - ఆప్షన్ సభ్యులు పూడి దేవా మరియు గాలి రమణబాబు శివాలయం చైర్మన్ మరియు వార్డు మెంబర్ గుమ్మడు దొరబాబు,సచివాలయం కన్వీనర్లు.కోట మహేష్, మళ్ళీ చిరంజీవి పూడి చిన్నబ్బాయి.గ్రామ నాయకులు వైస్సార్సీపీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బండిమాంబ అమ్మవారి పండుగ



**యలమంచిలి రూరల్, (విశాఖ సమాచారమ్):** యలమంచిలి మండలం లో మేజర్ పంచాయతీ ఏటికొప్పాక గ్రామంలో ఆదివారం నాడు గ్రామ దేవత బండిమాంబ అమ్మవారి పండు గను ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామంలో గల వీధులని విద్యుత్ దీపా లంకరణలతో అలంకరించి, చూపరు లను ఆకట్టుకునేలా భారీ బొమ్మల సెట్టింగులను ఏర్పాటు చేశారు. అమ్మ వారిని మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పి.రమాకుమారి, ఎంపిపి బి. గోవింద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్యదొర, జెడ్పిటిసి ఎస్.సంధ్యారాణి,వైస్ ఎంపిపి రాజాన శేషు, గ్రామ సర్పంచ్ భజంత్రీల లక్ష్మీ, రేగుపాలెం సర్పంచ్ రాజాన మహాలక్ష్మి, ఎంపిటిసి ఎన్.దేము డమ్మ, వైసిపి సీని యర్ నాయకులు సేనాపతి రాము, వైసిపి మండల కన్వీనర్ కె.త్రినాధ్,గ్రామ వైసీపీ నాయకులు ప్రతాప్ బాబులతో పాటుగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, కానుకలు సమర్పించారు.భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తడంగా గర్భ గుడిలో కమిటీ సభ్యులకు,భక్తులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. అదే రోజు రాత్రి పరవాడ డిఎస్పీ కె.సత్యనారాయణ గ్రామానికి చేరుకుని బందోబస్తును పరిశీలించి, యలమం చిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ గఫూర్ కు పలు సూచనలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా సిఐ షేక్ గఫూర్ ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై కె.సన్నిబాబు, ట్రాఫిక్ ఎస్సై డి.ఈశ్వరావు తదితర సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు.

# కడుపులో బిడ్డతో పాటు తల్లి మృతి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పాడేరు తల్లి బిడ్డల ఆసుపత్రి వద్ద సోమవారం నిండు గర్భిణీ మృతి చెందిన ఘటన ఆలస్యం గా వెలుగు చూసింది, వివరాల ప్రకారం డి గోందురులో నివాసం ఉంటున్న డూరు చిన్నారి w/0 సత్య నారాయణ అనే గర్భిణీ నొప్పులతో ఆదివారం మధ్యాహ్నం పాడేరు తల్లి బిడ్డల ఆసుపత్రి కీ చేరారు, నొప్పులు ఎక్కువైన బిడ్డ కు జన్మనివ్వక పోవటం తో స్కానింగ్ చేసారని గర్భిణీ భర్త డూరు సత్య నారాయణ తెలిపారు, స్కానింగ్ చేసినప్పుడు బాగానే ఉన్న బిడ్డ తరువాత చనిపోయిందని డాక్టర్ లు తమకు తెలిపారని అయన అన్నారు, సోమవారం 11 :30 నిముషాలకు గర్భిణీ పరిస్థితి విషమంగా ఉందని, రక్తం పోవటం వలన పాడేరు ఆసుపత్రి లో చికిత్స చెయ్యలేమని చెప్పిన డాక్టర్ లు విశాఖపట్నం కే. జీ. హెచ్. కీ తరలించాలని సూచించాగా, కే జీహెచ్ ఆసుపత్రి కీ తీసుకు వెళ్లగా విశాఖ రాక ముందే కడుపు లోని బిడ్డ,గర్భిణీ స్త్రీ మరణించిందని డాక్టర్ లు ధ్రువీకరించి సర్టిఫికెట్ ఇచ్చారాని బోరున విలపించారు,జిల్లా ఏర్పడినప్పటికి గిరిజన ప్రాంతం లో పూర్తి స్థాయిలో గర్భిణీ స్త్రీలకు సేవలు అందించడం లో విఫలం అవుతున్నారని కుటుంబ సభ్యులు ఆవేదన చెందారు, గ్రామానికి మృత దేహం తీసుకొని వెళ్ళటానికి ఇప్పటి వరకు అంబులెన్సు సదుపాయం కల్పించటం లేదని గర్భిణీ కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, గర్భిణీ మృతి కీ పాడేరు తల్లి బిడ్డల ఆసుపత్రి వైద్యలే కారణం అని, వారిపై ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు,పాడేరు లోనే గర్భిణీ స్త్రీ మృతి చెందగా తమకు తెలియ కుండా విశాఖ తీసుకు వెళ్ళమని చెప్పడం ఎంత వరకు సమంజసం అన్నారు, పాడేరు లోనే గర్భిణీ స్త్రీ చనిపోయిందని చెప్పి ఉంటే విశాఖ పట్నం వరకు వచ్చే వాళ్ళం కాదని కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు, తల్లి బిడ్డ మృతి చెందటం తో బిడ్డ తండ్రి, వారి కుటుంబ సభ్యుల బాధ వర్ణనాతీతం..

| పంచాంగం | |
|---|---|
| మంగళవారం 05-12-2023 | |
| శోభకృత్ నామ సంవత్సరము | |
| దక్షిణాయణం శరదృతువు | |
| కార్తీక మాసం | |
| తిథి | : బ. అష్టమి రా. 10.37 |
| నక్షత్రం | : పుబ్బ రా. 02.35 |
| వర్జ్యం | : ఉ. 08.53 ల 10.39 |

# జగనన్నకు చెబుదాం-స్పందనకు -129 అర్జీలు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలకు సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె శ్రీధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమానికి డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డి..జెడ్పీ సీఈవో ఎ.రమణారెడ్డి, కాకినాడ డీఎల్డీవో పి నారాయణ మూర్తిలతో కలిసి హాజరై జిల్లాల నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ఈ అర్జీలను సత్వరం పరిష్కారించవలసిందిగా ఆయా శాఖల అధికారులకు డీఆర్వో ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-129 అర్జీలు వచ్చాయి. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలని డీఆర్వో శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

# నేక్ ద్వారా ఎలక్ట్రిషియన్, ప్లంబర్ ఉచిత శిక్షణ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (నేక్) ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిరుద్యోగ యువతకు ఉపాధి కొరకు ఎలక్ట్రిషియన్, ప్లంబర్ కోర్సులలో 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0' పథకం కింద ఎలక్ట్రిషియన్ కోర్స్ లో ఉచిత శిక్షణ, ఉపాధి నిమిత్తము నేరుగా దరఖాస్తులు కోరుతున్నట్లు నేక్ సహాయ సంచాలకులు రవికుమార్ తెలిపారు. అభ్యర్థులు 10 వ తరగతి పాసై 15 సం. నుండి 45 సం.ల వయసు కలవారై ఉండాలన్నారు. సుమారు 2 నెలలు శిక్షణా కాలం ఉంటుందని తెలిపారు. మాకవరపాలెం "నేక్" శిక్షణా కేంద్రంలో శిక్షణ, స్టేషనరీ ఉచితముగా అందజేయ బడుతుందన్నారు. శిక్షణ నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో వుంటుందని శిక్షణ పూర్తయిన తర్వాత సంబంధిత రంగంలో (ప్రైవేటు సెక్టారులలో) ఉపాధి కల్పించబడునని ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని వివరించారు. ఫోన్ నెం. 7780275922 , 7075340910 లలో సంప్రదించాలన్నారు.


మీ ఆరోగ్యాన్ని పటిష్టంగా ఉంచుకుంటూ.....
మరికొంతమందికి అవకాశం కల్పించండి.

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.




కార్డోరియం ప్లస్
అలకనంద హెర్బల్స్ వారి విశిష్ట ఉత్పాదన
మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

విశాఖ సమాచారమ్

మంగళవారం 05-12-2023

## జీవితం లో పరిపూర్ణత సాధించాలంటే వివాహం తప్పనిసరి

జీవితం లో పరిపూర్ణత సాధించాలంటే వివాహం తప్పనిసరి

లిఇప్పటివరకు నీ జీవితంలో తల్లితండ్రులు తోబుట్టువులు బంధువులు స్నేహితులు ఇలా ఎంతో మంది ప్రవేశించారు నువ్వుకూడా ఎవరితో ఎలా ఉండాలో అలాగే ఉంటున్నావు. అయితే యుక్త వయసు వచ్చాక జీవితం లో నీకొక ఉపాధి దొరికాక నీ కష్టసుఖాలు పంచుకుందుకి నీకు ఒక తోడు అవసరం అవుతుంది. ఇంతవరకు అందరకు తెలిసినదేలి

లిఐతే ఇప్పుడు రోజులు మారాయి. ఆడ మగ ఇద్దరు బాగా చదువుకుని బాగానే డబ్బు సంపాదిస్తున్నారు. అందుకే భార్యాభర్తలు కలసి బ్రతకడానికి ఎటువంటి ఇబ్బంది లేదు ఇది ముమ్మాటికీ అక్షర సత్యం. అయితే ఇక కోరికలంటారా అవి మనం నిత్యం తీసుకునే ఆహారంలా జీవితాంతం ఉంటూనే వుంటాయి వాటిని సమీక్షించి అవసరాన్ని బట్టి మొగుడూపెళ్లాలు ఆలోచించుకుని ఒక్కొక్కటి తీర్చుకుంటూ ఉండాలి. ఆలా తీర్చుకోవడంలో కొద్దిపాటి కష్టం శ్రమ ఉన్నా చివరికి ఆనందం తృప్తి మీకు కలుగుతుంది.

ఈ యువతరం దేనికి భయపడదు ఈవెన్ అమ్మాయితో అబ్బాయి అబ్బాయితో అమ్మాయి స్నేహం చెయ్యడానికి కూడా. కానీ పెళ్లి అనే మాటెత్తితే అటు అమ్మాయి అబ్బాయి వాళ్ళను కన్న తల్లితండ్రులు గజగజ వణికిపోతారు ఏదో తిరుమల మెట్ల మీద పులిని చూసినట్లు. ఏవేవోపనికి రాని దిక్కుమాలిన ఆలోచనలు చేస్తూ అతితెలివితేటలు చూపిస్తూ వివాహాన్ని సమయానికి జరగకుండా ఆనకట్ట వేస్తారు చక్కగా వేచిచూసే ధోరణి అవలంభిస్తారు.

అసలు ఆ దేవుడు ఒకే జాతిని పుట్టిస్తే పోలె ఆడ మగ అని రెండు జాతులెందుకు?

ఎందుకంటె కలసి బ్రతకాలని కష్టసుఖాలు సుఖదుఃఖాలు కలసి పంచుకోవాలని వివాహం అనేది ఒక భాద్యతను జవాబుదారీ తనాన్ని కలుగచేసి రెండు నది ఒడ్డులను కలిపే ఒక చక్కటి ప్రేమతో నిండిన అనురాగబంధాన్ని నిలిపే వారధి. ఆ బంధంలోకి ప్రవేశిస్తేనే అసలు జీవితం అంటే ఏమిటో తెలిసేది. మనదగ్గర వున్నది మనసావాచా వారికీ అర్పించి వారిదగ్గర నుండి మనదగ్గర లేనిది తీసుకుంటూ ఆనంద డోలికల్లో తేలియాడుతూ మరో జీవికి అంకురార్పణ చెయ్యడమే వివాహబంధం. ఇది సమాజానికి ఎంతో అత్యంత అవసరం. అందుకే దేశ విదేశ భేదంలేకుండా ప్రపంచమంతా ఈ బంధం కొనసాగుతోంది.

అందుకే ఏది తెగేదాక లాగాకుండా రాజి మార్గాన్ని అవలంభిస్తూ వివాహానికి ఉర్రుతలుగమని యువతను మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారిని పోజిటివ్ గ ఆలోచించేటట్లు తల్లితండ్రుల్ని ప్రేరేపించమని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాను.

## మిచౌంగ్ తుఫాను కారణంగా రైళ్ల రద్దు

మిచౌంగ్ తుఫాను కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌ను తాకుతున్న దృష్ట్యా, ప్రయాణీకుల భద్రతను నిర్ధారించడానికి ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్టెయిర్ డివిజన్ అధికార పరిధి నుండి ఉద్భవించే, ముగించే మరియు ప్రయాణిస్తున్న క్రింది రైళ్లు రద్దు చేయబడ్డాయి/మళ్లించబడ్డాయి.

**రద్దు:** 1. 04.12.2023న విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నెం. 08583 విశాఖపట్నం -తిరుపతి స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడింది.

2. రైలు నెం. 08584 తిరుపతి-విశాఖపట్నం స్పెషల్ ఎక్స్‌ప్రెస్ 05.12.2023న తిరుపతి నుండి బయలుదేరుతుంది.

3. 04.12.2023న తిరుచిరాపల్లి నుండి బయలుదేరే రైలు నెం. 12644 తిరుచిరాపల్లి-హౌరా ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడింది.

**రైళ్ల మళ్లింపు:**

1. 02.12.2023న అగర్తల నుండి బయలుదేరిన రైలు నంబర్ 12504 అగర్తల-SMV బెంగళూరు గూడూరు-రేణిగుంట మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది.

2. 03.12.2023న హౌరా నుండి బయలుదేరిన రైలు నెం. 12663 హౌరా-తిరుచిరాపల్లి ఎక్స్‌ప్రెస్ గూడూరు-రేణిగుంట-మేల్పాక్కం-చెంగల్పట్టు-విల్లుపురం మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది.

ఈస్ట్ కోస్ట్ రైల్వే విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, వాల్టెయిర్ డివిజన్‌లోని కోరాపుట్ & రాయగడ మరియు భువనేశ్వర్ హెచ్‌క్యూలో హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసింది. ఏదైనా సహాయం / సమాచారం కోసం ప్రయాణీకులు హెల్ప్‌లైన్‌ను రింగ్ చేయమని అభ్యర్థించారు.

## శ్రీ గౌరీపరమేశ్వరుల ఉత్సవంలో కోటి కుంకుమార్చన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం అగ్గి మర్రి చెట్టు వద్ద నిలిపిన శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాల సందర్భంగా మూడవ సోమవారం కోటి కుంకుమార్చన ఆధ్యాత్మిక కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో 108 మంది దంపతులు కుంకుమార్చనలో పాల్గొన్నారు డిసెంబర్ 8వ తేదీ వరకు ఈ కోటి కుంకుమార్చన కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు కొణతాల కారు బాబు తెలిపారు.

శ్రీ జగన్నాథ స్వామి ఆలయం కళ్యాణమండపం లో కార్యక్రమ నిర్వహణ కమిటీ కోశాధికారి కాండ్రేగుల వెంకట సత్యనారాయణ దంపతులు, అన్న సమారాధన విరాళాధాత బొడ్డేడ సన్యాసినాయుడు దుర్గ లక్ష్మి, బొడ్డేడ శివ సరోజిని దంపతులు పాల్గొన్నారు. జగన్నాథ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ నేతృత్వంలో వేద పండితులు ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కోటి కుంకుమార్చన నిర్వహణ కమిటీ చైర్మన్ కొణతాల కారు బాబు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు.

## మిచాంగ్ తుఫాన్ పై పోలీస్ హెచ్చరిక



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు నుండి మిచాంగ్ తుఫాన్ ప్రభావం అనకాపల్లి జిల్లా లో కూడా ఉన్నందున వాతావరణ సూచనలు ప్రకారం తీవ్ర ఈదురు గాలులు, అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నదని కొత్తకోట పోలీస్ స్టేషన్ ప్రాంత ప్రజలు ఎర్లు, కాల్వలు, కళ్యాణ లోవ డ్యాం మొదలగు నీరు పారే, నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సంచరించడం గాని చేపల వేట తదితర పనులు నిమిత్తం వెళ్లడం చేయవద్దని ఇదురు గాలులు వలన కరెంటు స్తంభాలు, వైర్లు తెగిపడే అవకాశం ఉన్నందున కరెంటు పోల్స్ మరియు వైర్ల వద్ద ఎవరు సంచరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణం తడిగా ఉండటం వలన ఎలక్ట్రికల్ వైర్లు ద్వారా కరెంట్ షాక్ గురికాకుండా చెట్లు మరియు ఇంటి గేట్లు మొదలగు వాటిని నేరుగా తాకకుండా జాగ్రత్త పడవలనని అవసరం ఉందన్నారు. ముఖ్యంగా కార్తీక మాసం సందర్భంగా వన భోజనం విందు వినోదాల కోసం కళ్యాణ లోవ శ్రీ బొమ్మలమ్మ జోను వంటి జలాశయ ప్రాంతాలకు వెళ్లకుండా ఉండవలెనని చుట్టుపక్కల ప్రజలు ఎవరు అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని శిథిలావస్థలో ఉన్న ఇల్లు, భవనాల వద్ద ఉండవద్దని ఆహార పదార్థాలు ముందుగానే సమకూర్చుకోవాలని మరీ ముఖ్యంగా పిల్లలు బయట తిరగకుండా జాగ్రత్త తీసుకోవాలని కొత్తకోట సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు తెలియజేసారు.

## జివిఎంసి లో "జగనన్నకు చెబుదాం"కు 57 వినతులు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు సోమవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 57 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా ఒకటవ జోన్ కు 1, రెండవ జోన్ కు 15, 3వ జోన్ కు 12, నాలుగవ జోన్ కు 3, 5వ జోన్ కు 5, ఆరవ జోనుకు 10, 7వ జోన్ కు 1, 8వ జోన్ కు 5, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 5, ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి పరిపాలన విభాగానికి 1, రెవెన్యూ విభాగమునకు 7, ప్రజా ఆరోగ్య విభాగమునకు 4, పట్టణ ప్రణాళిక విభాగమునకు 32, ఇంజనీరింగ్ విభాగమునకు 7, మొక్కల విభాగానికి 1, యు సి డి విభాగానికి 5 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

ఈ ఫిర్యాదులను సంబంధిత విభాగాధిపతులు నిర్ణీత సమయంలో ప్రజలు పెట్టుకున్న అర్జీలను పరిష్కరించాలని జివిఎంసి కమిషనరు ఆదేశించారన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు డా.వై. శ్రీనివాసరావు, ప్రధాన ఇంజనీరు రవికుమార్, సిసిపి సురేష్, చీఫ్ మెడికల్ ఆఫీసరు డా.నరేష్ కుమార్, డెప్యూటీ డైరెక్టర్ ఆఫ హార్టికల్చర్ ఎం.దామోదరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, కార్యదర్శి పి నల్లనయ్య, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు కృష్ణారావు, శ్యాంసన్ రాజు, గోవిందరావు, రామమోహనరావు, కెవిఎన్ రవి, డిపిఓ చంద్రిక, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసరు డా.కిషోర్, బయోలజిస్ట్ సాంబమూర్తి, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఏ .ఎస్, అర్ జిల్లా మైనారిటీ మోర్చా జిల్లా పదాధి కారుల సమావేశం

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా భారతీయ జనతా పార్టీ మైనారిటీ మోర్చా రాష్ట్ర జిల్లా కార్యవర్గ సమావేశం 05/12/2023 మంగళవారం 11 గంటలు కు పాడేరు మొదకొండమ్మ ఆడిటోరియంలో జరుగును,ఈ సమావేశంలో రాష్ట్ర బీజేపీ మైనారిటీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీ ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు మంగళవారం ఉదయం 11 గంటలకు జిల్లా బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా పదాధికారుల సమావేశంలో జిల్లా నూతన కమిటీ ప్రకటన చేయనున్నారు అని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రవి కుమార్ పెనుమాక ఒక ప్రకటన లో పత్రికలకు తెలిపారు.

## ఉపాధ్యాయుని పి.వి.ఎం. నాగజ్యోతి ఘన సన్మానం




**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రోలుగుంట మండలం లో (పి ఆర్ టి యు) యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు ఈరోజు నిందుగొండ లో కార్తీక వన సమారాధన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్తీక సమారాధనలో రోలుగుంట మండలంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పీవీఎం నాగజ్యోతి ఘనవిజయాలను గుర్తిస్తూ పిఆర్టియు జిల్లా నాయకులు మడ్డు శ్రీను, డి. గోపీనాథ్ మండల ప్రెసిడెంట్ సూర్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ గుడివాడ సతీష్,రోలుగుంట MEO జాను ప్రసాద్ మొదలగు ప్రముఖుల చేతుల మీదుగా ఉపాధ్యాయిని నాగజ్యోతి కి ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా వారు శ్రీమతి నాగ జ్యోతి సాధిస్తున్న ఘన విజయాలు కొనియాడుతూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## జగనన్నకు చెబుదాంకు 137 వినతులు



**విజయనగరం:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.డి. అనిత ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనితతో పాటు డిప్యూటీ కలెక్టర్‌లు బి.సుదర్శన దొర, కె.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ సుమబాల తదితరులు వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు వాటి పరిష్కారం కోసం పంపించారు.

జగనన్నకు చెబుదాంకు మొత్తం 137 వినతులు అందగా వీటిలో రెవిన్యూ శాఖకు సంబంధించి 103, డి.ఆర్.డి.ఏ.కు 02, గ్రామ, వార్డు సచివాలయాల విభాగానికి, జిల్లా పంచాయతీ విభాగానికి 12 వంతున, గృహనిర్మాణ శాఖకు 03, మునిసిపల్ శాఖకు 02, వైద్య ఆరోగ్యశాఖకు 04, జిల్లా పంచాయితీ శాఖకు 10 వినతులు అందాయి. ఆయా శాఖలకు అందిన వినతులను సకాలంలో అర్జీదారుల సంతృప్తిమేరకు పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశించారు.

## అత్యంత ఘనంగా భారీ అంబలం పూజ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం శ్రీ మల్ల జగన్నాథం కళ్యాణ మండపం ఓపెన్ఎయిర్ థియేటర్ లో రైతు సంఘం అయ్యప్ప స్వామి ఆశ్రమ బృందం ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వామి భారీ అంబలం పూజ అత్యంత ఘనంగా జరిగింది. గురుస్వాములు కొణతాల పూర్ణచంద్రరావు, కొణతాల రామకృష్ణ, కాండ్రేగుల సీతారాం బాబ్జి, పీలా నాని తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు ఆలపించిన భక్తి గీతాలు భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. అంబలం పూజను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తుల తరలివచ్చి అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు.

## యలమంచిలిలో 11.5మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణ,మండల వ్యాప్తంగా మిచౌంగ్ తుఫాను కారణంగా సోమవారం నాడు ఉదయం 8:30 గంటల నుంచి 11.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలియజేశారు.జిల్లా అధికారుల ముందస్తు ఆదేశాలతో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,కళాశాలల యాజమాన్యాలు విద్యాసంస్థలకి సెలవులు ప్రకటించారు.

వర్షానికి తోడు చలిగాలులు వీయడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

## చంద్రబోస్‌కు గురజాడ విశిష్ట పురస్కారం



**విజయనగరం:** రాసే ప్రతి పాట తన తల్లికి అర్థమైతే చాలని, అప్పుడు ప్రజలందరికీ అర్థమవుతుందని ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్ అన్నారు. విజయనగరం జిల్లా కేంద్రంలోని ఆనందగజపతి ఆడిటోరియంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాదరావు ఆధ్వర్యంలో గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఆయనను గురజాడ విశిష్ట పురస్కారంతో సత్కరించింది. ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడారు. గురజాడ రచనల్లో వాడుక భాష ఎంతో గొప్పదని, అదే తనకు నచ్చిన అంశమన్నారు. సమాఖ్య ప్రధాన కార్యదర్శి కాపుగంటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో కూలిన శిక్షణ విమానం.. ఇద్దరి మృతి



తూప్రాన్: మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధి రావెల్లి శివారులో వాయుసేన శిక్షణ విమానం కూలింది. సోమవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఇది కూలిపోయింది. భారీగా శబ్దం రావడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కూలిన శిక్షణ విమానంలో మంటలు చెలరేగడంతో ఇద్దరు పైలట్లు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదానికి గురైన దానిని పిలాటియస్ పీసీ 7 ఎంకేII శ్రేణి శిక్షణ విమానంగా గుర్తించారు. ఇది మెదక్ జిల్లాలోని వాయుసేన కేంద్రం నుంచి సాధారణ శిక్షణ నిమిత్తం గాల్లోకి ఎగిరింది. ఈ విషయాన్ని వాయుసేన ధ్రువీకరించింది. "నేటి ఉదయం పిలాటియస్ పీసీ 7 ఎంకేII విమానం ట్రెయినింగ్ సార్టీల సందర్భంగా ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు పైలట్లు ప్రాణాలు కోల్పోయారు" అని వాయుసేన ట్విటర్‌లో పేర్కొంది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిపింది. ఈ ప్రమాదంలో మరణించిన వారిలో శిక్షకుడు, ట్రెయినీ ఉన్నారు.

## 9న ఏయూ పూర్వ విద్యార్థుల వార్షిక సమ్మేళనం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థుల సమ్మేళనం 'వేవ్స్-2023' ఈనెల 9 తేదీన నిర్వహిస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య కె.సమత తెలిపారు. ఏయూ జి.ఎం.ఆర్. అలుమ్ని సమావేశ మందిరంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. వార్షిక సమావేశానికి ఏటా ఒక ముఖ్యమైన వ్యక్తిని ఆహ్వానిస్తున్నామని అందులో భాగంగా ఈ ఏడాది టాటాసన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌ని ఆహ్వానించామన్నారు. ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం ఛైర్మన్ డాక్టర్ ఇ.శంకరరావు మాట్లాడుతూ.. ఆరోజు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 7 గంటల వరకు బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ కె.కుమార్‌రాజా, ఎ.మనోహన్, ఆకుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తుఫానుపై కంట్రోల్ రూంల ఏర్పాటు

విజయనగరం: జిల్లాలో తుఫాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు, డివిజన్ స్థాయిల్లో ఇరవై నాలుగు గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. తుఫానుకు సంబంధించి ఎక్కడ, ఎలాంటి నష్టాలు సంభవించినా యీ కంట్రోల్‌రూంకు తెలియజేయవచ్చన్నారు. మంగళవారం తుఫాను తీరాన్ని దాటే అవకాశం వున్నందున జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురవడంతోపాటు పెనుగాలులు వీచే అవకాశం వుందని, ప్రజలు అప్రమత్తంగా వుండాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయ కంట్రోల్ రూంను 08922 - 236947 ల్యాండ్‌లైన్ ఫోన్ నెంబరుతో, విజయనగరం ఆర్.డి.ఓ. కార్యాలయంలో 0892- 276888 నెంబరుతో, చీపురుపల్లిలో 9121735703 మొబైల్ నెంబరుతో, బొబ్బిలిలో 6302554425 మొబైల్ నెంబరుతో, కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# కాజీపేట-విజయవాడ మార్గంలో పలు రైళ్ల రద్దు




వరంగల్: కాజీపేట-వరంగల్ రైల్వేస్టేషన్ల మధ్య జరుగుతున్న మూడోలైను పనుల కారణంగా కాజీపేట-విజయవాడ మార్గంలో నడిచే పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

గుంటూరు-సికింద్రాబాద్ ఇంటర్ సిటీ ఈ నెల 10 నుంచి 18 వరకు, సికింద్రాబాద్- విజయవాడ శాతవాహన ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 7వ తేదీతోపాటు 10 నుంచి 18 వరకు, సికింద్రాబాద్-భద్రాచలం రోడ్డు కాకతీయ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 6వ తేదీతోపాటు, 10 నుంచి 18 వరకు, ఆదిలాబాద్-తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 5 నుంచి 19 వరకు రద్దు చేశారు.

కాజీపేట-డోర్నకల్, డోర్నకల్-విజయవాడ ప్యాసింజర్ పుష్‌పుల్ రైళ్లను ఈ నెల 10 నుంచి 18 వరకు, కాజీపేట-తిరుపతి, లింగంపల్లి నుంచి కాకినాడ వెళ్లే గౌతమి రైళ్లను కూడా ఈ నెల 10 నుంచి 18 వరకు రద్దు చేశారు. అలాగే గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11 నుంచి 19 వరకు కాజీపేట వరకు మాత్రమే నడుస్తుంది. భద్రాచలం రోడ్ నుంచి బల్లార్షా వెళ్లే సింగరేణి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 6 నుంచి 8 వరకు, 10 నుంచి 19 వరకు హసన్పర్తి రోడ్ వరకు మాత్రమే నడుస్తుందని రైల్వే అధికారులు తెలిపారు.

# తుఫాను వల్ల పంటనష్టం జరగకుండా చూడాలి



**విజయనగరం:** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ఏ.పి.తీరం వైపు దూసుకువస్తున్న దృష్ట్యా కోస్తా జిల్లాల్లో ప్రాణనష్టం జరగకుండా ఆయా జిల్లా కలెక్టర్‌లు అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. వ్యక్తులతో పాటు పశువుల ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మంగళవారం ఉదయం మించౌంగ్ తుఫాను ఏపి తీరాన్ని బాపట్ల వద్ద దాటే అవకాశం వుందని తుఫాను హెచ్చరికల కేంద్రం సూచనలు చేస్తున్న దృష్ట్యా కోస్తా ప్రాంతంలోని అన్ని జిల్లాల కలెక్టర్‌లు అప్రమత్తంగా వుంటూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుఫాను సహాయక చర్యలపై ముఖ్యమంత్రి సోమవారం జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు.

ఖరీఫ్ సీజనుకు సంబంధించి వరి పంట కోతకు వచ్చిన దృష్ట్యా రైతులకు పంట నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటివరకూ కోతలు చేపట్టని పక్షంలో కోతలు పూర్తిచేయకుండా వారికి సూచించాలని, కోతలు పూర్తయిన పక్షంలో రైతుల వద్ద వున్న ధాన్యం తక్షణమే కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గిన వెంటనే పంటనష్టం అంచనాలు వేసి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. తుఫాను నష్టం త్వరగా అంచనా వేయడంలో వలంటీర్ల వ్యవస్థను సమర్థంగా వినియోగించుకోవాలన్నారు.

వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక పాటిల్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిజాస్టర్ మేనేజర్ అథారిటీ డి.పి.ఎం. రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సూట్‌కేసులో 100 తులాల బంగారాన్ని పెట్టుకుని మరీ ఓ మహిళ బస్సు ప్రయాణం

ప్రయాణ సమయాల్లో ఎంతో జాగ్రత్తగా ఉండాలి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా దారుణంగా మోసపోయే ప్రమాదం ఉంటుంది. ఇక మహిళలతే మరింత జాగ్రత్తగా ఉండాలి. ఇప్పుడిదంతా ఎందుకు చెప్తున్నామంటే.. తాజాగా, రాజస్థాన్‌లో ఓ మహిళకు షాకింగ్ అనుభవం ఎదురైంది. ఓ మహిళ సూట్‌కేసులో సుమారు 100 తులాల బంగారాన్ని పెట్టుకుని బస్సు ఎక్కింది. మధ్యలో నిద్రమత్తు రావడంతో కునుకుతీసింది. చివరకు ఏం జరిగిందంటే..

రాజస్థాన్‌లోని కోట జిల్లాలోని నయాపురా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఝలావర్ ప్రాంతానికి చెందిన కల్పనా సింగ్ అనే మహిళ శుక్రవారం తన బంధువులు వివాహం ఉండడంతో భిల్వారా జిల్లాలోని రాజ్‌గఢ్ ప్రాంతానికి వెళ్లింది. పెళ్లి కార్యక్రమం ముగించుకున్న తర్వాత తిరుగు ప్రయాణంలో కోట బస్టాండ్ నుంచి మనోహర్ పోలీస్ స్టేషన్ వైపు వెళ్లే బస్సు ఎక్కింది. తనతో పాటూ తెచ్చుకున్న సూట్‌కేస్‌ను లగేజీ ట్రాక్‌లో పెట్టింది. ప్రయాణం మధ్యలో నిద్ర రావడంతో ఆమె కునుకుతీసింది.

ఈ క్రమంలో ముందు కూర్చున్న వ్యక్తి.. కల్పనా సింగ్ సూట్‌కేస్‌ను తీసుకుని బస్సు దిగిపోయాడు. కాసేపటికి నిద్ర లేచిన ఆమె.. సూట్‌కేస్ లేకపోవడంతో షాక్ అయింది. విషయం తెలియజేయడంతో డ్రైవర్ బస్సు నిలిపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని, చుట్టుపక్కల ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. 40 నుంచి 45 ఏళ్ల మధ్య వయసున్న వ్యక్తి.. సూట్‌కేస్ తీసుకెళుతున్నట్లు సీసీ టీవీ ఫుటేజీలో కనిపించింది. సూట్‌కేస్‌లో సుమారు 100 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని బాధితురాలు తెలిపింది. అలాగే రూ.40 నుంచి 60 వేలు విలువ చేసే వెండి ఆభరణాలు కూడా ఉన్నాయని చెప్పింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితుడి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# మిచౌంగ్ తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రానున్న రెండు రోజులలో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ విజ్ఞప్తి చేసారు. అదే విధంగా తుఫాను సమయంలో గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం తీవ్ర వాయుగుండంగా మారి నెల్లూరు, మచిలీపట్నం మధ్య తీరాన్ని దాటవచ్చని, దాని ప్రభావం వల్ల మిచౌంగ్‌లి తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో కలెక్టర్ జిల్లా ప్రజలను, జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు. రైతులు కల్లాలలో ఉన్న వరి పనలు సురక్షిత ప్రదేశాలకు తరలించాలని, మత్స్యకారులు గెడ్డలు, వాగులలో చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. గిరిజనులు గెడ్డలు వాగులు దాటి ప్రయాణించరాదని సూచించారు. తుఫాను సమయంలో శిథిల కట్టడాలు, చెట్ల పరిసరాల్లో ఉండకుండా సురక్షిత ప్రాంతాలలో తలదాచుకోవాలని కోరారు. తుఫాను ప్రభావంతో రహదారులకు, సమాచార వ్యవస్థకు, విద్యుత్ సరఫరాకు నష్టం సంభవించే అవకాశం ఉన్నందున, ప్రజలు ఆ మేరకు సంసిద్ధంగా ఉండాలన్నారు. వర్షాభావ పరిస్థితులలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. జిల్లా మరియు మండల స్థాయి అధికార యంత్రాంగం స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయలాని కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. రెవెన్యూ, రహదారులు భవనాల శాఖ, విద్యుత్ శాఖల అధికారులు సిబ్బంది నష్టం జరిగితే, నష్టాల భర్తీకి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

# 9న జాతీయ లోక్ అదాలత్

**విజయనగరం:** ఈనెల 9న జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని, సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి బిహెచ్‌వి లక్ష్మీకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో బ్యాంకులకు సంబంధించిన కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, సెక్షన్ 138 ఎన్ఐ ఏక్ట్‌కు సంబంధించిన కేసులు, ఎక్సైజ్ కేసులు, మేక్ట్ కేసులు, కుటుంబ వివాదాలు, కార్మిక సంబంధిత కేసులు, విద్యుత్, నీటి పన్నుకు సంబంధించిన కేసులు, భూ సేకరణకు సంబంధించిన కేసులను పరిష్కరించుకోవచ్చని సూచించారు. పూల్‌బాగ్ కాలనీ హనుమన్ నగర్‌లోని ఎంఆర్‌విఆర్‌జిఆర్‌పిజి బాయ్స్ హాస్టర్ ప్రాంగణంలోని నూతన కోర్టు భవనంలో ఆరోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీకుమారి కోరారు.

## మూడు రాష్ట్రాల విజయం పట్ల పాడేరులో బీజేపీ విజయోత్సవం




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రాబోయే 2024 ఎన్నికల్లో బీజేపీ మరిన్ని విజయాలు సాధిస్తుంది అని ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వం పట్ల ప్రజలు విశ్వాసం చూపారని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు అన్నారు,పాడేరులో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో బీజేపీ విజదుందిభి మోగించడం పట్ల ఆదివారం బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు,బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ యువమోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ లకే భాస్కర్, రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యుడు మినుముల గోపాల పాత్రుడు ఆధ్వర్యంలో భారీ గా పాడేరు అంబెడ్కర్ కూడలిలో భారీగా బాణసంచా కాల్చి విజయోత్సవం చేశారు ,ఈ సందర్భంగా కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మంచి విజయాలు ప్రజలు ఇవ్వనున్నారని,ఏవి సెమీ ఫైనల్స్ మాత్రేమే అని తెలంగాణ లో కుడా మంచి ఓట్ల శాతం వచ్చాయని తెలిపారు ,రాబోయే2024 ఎన్నికల్లో మరో సారి దేశ రాజధాని ఢిల్లీ పీఠం పై ప్రధాని నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని తెలిపారు, ఈ సందర్భంగా బీజేపీ నాయకత్వం వర్ధిల్లాలి, జేపీ నడ్డా, నరేంద్రమోదీ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు తో విజయోత్సవం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుసా రాజారావు, మఠం శాంతకుమారి, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, పాపిడి రాజు, ములంపాక రమణ, అధిక సంఖ్యలో కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక స్నానాలకు వెళ్లిన ఇద్దరు మహిళలు మృతి



కార్తీక మాసం శివునికి ఎంతో ప్రీతీ ప్రదమైన మాసం. ఈ మాసంలో చాలా మంది మహిళలు తెల్లవారు జామునే లేచి నదీ స్నానాలను ఆచరించి, గుడిలో దీపాలు వెలిగిస్తారు. ఇలా చేస్తే సకల దోషాలు తొలిగి కోరిన కోర్కెలు నెలవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అయితే, కార్తీక మాసం పుణ్యస్నానాల్లో నేడు అపశ్రుతి చోటుచేసుకుంది. కార్తీక మాసం నదీ స్నానాలు చేస్తూ ఇద్దరు మహిళలు మృతిచెందిన సంఘటన అనకాపల్లి జిల్లాలో వెలుగుచూసింది.

కార్తీక పుణ్యస్నానాల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. నదీ స్నానాలు చేస్తుండగా ఇద్దరు మహిళలు మృతిచెందారు. ఈ మహిళలు అనకాపల్లి చెందిన వారిగా గుర్తించారు. ఇందులో నారపురెడ్డి లక్ష్మి, అరట్ల మంగ అనే మహిళలు కసింకోట మండలం జోగారావుపేట గ్రామానికి చెందినవారు. ఈ మహిళలు కార్తీక సోమవారం సందర్భంగా జోగారావుపేట దగ్గర శారదానదికి స్నానాలకు వెళ్లారు.

ఈ క్రమంలో ఈ ఇద్దరు మహిళలతో పాటు మరో ఇద్దరు మహిలు కార్తీక మాసం పుణ్య స్నానాల కోసం నది లోకి దిగారు. అయితే, వారు ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. గమనించిన స్థానికులు ఆ నలుగురు మహిళల్లో ఇద్దరు మహిళలను రక్షించారు. మరో ఇద్దరు మృతిచెందారు. మృతుల్లో నారపురెడ్డి లక్ష్మి, అరట్ల మంగ ఉన్నారు. అయితే, పుణ్య స్నానాలకు వెళ్లి మహిళలు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో ఆ గ్రామం విషాదంగా మారింది.

### తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎంపికైన రేవంతరెడ్డికి ఏ ఐ ఎన్ ఈ ఎఫ్ అభినందనలు



చలాది పూర్ణచంద్ర రావు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, అల్ ఇండియా న్యూస్పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏ ఐ ఎన్ ఈ ఎఫ్ )

**విజయవాడ:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎంపికైన రేవంత్ రెడ్డికి ఆల్ ఇండియా న్యూస్పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏఐఎన్ఈఎఫ్) న్యూఢిల్లీ, శుభాకాంక్షలు తెలిపింది.

ఫెడరేషన్ సీనియర్ ఉపాధ్యక్షుడు చలాది పూర్ణచంద్ర రావు విడుదల చేసిన ఒక ప్రకటనలో మీ విజయం తో తెలంగాణా రాష్ట్రము అన్నివిధాలా మరింతగా అభివృద్ధి చెందాలని, ఇందుకు పాత్రికేయులు తగినవిధంగా కృషిచేయగలరు. అలాగే పత్రికా రంగం, పాత్రికేయులు ప్రస్తుత పరిస్థితుల్లో అనేక ఒడిదుకులు ఎదురుకుంటున్నారని వారి సమస్యలు పరిష్కరించుకునేందుకు మీ నేత్రుత్వంలోని ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొనే సమస్యలు, జర్నలిస్టుగా జాగృతి వీక్లీ లో పనిచేసిన మీకు చెప్పాలసింది, తెలియంది ఏముందని, కనుక దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉంటున్న పాత్రికేయులకు అవాస యోగ్యంగా వుండే ప్రదేశాల్లో ఇల్లాస్థలాలు ఇచ్చి, ఇళ్లు కూడా కట్టించెందుకు ఆదేశించాలన్నారు. అలాగే రిటైర్డ్ జర్నలిస్తులకు తమిళనాడు, కేరళ, తదితర రాష్ట్రల్లో ఇస్తున్నట్లుగా పెన్షన్ పథకం ప్రవేశం పెట్టాలని కూడా పూర్ణచంద్ర రావు నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# అర్హత గల ప్రతి ఓటురును నమోదు చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పోలింగ్ కేంద్రం పరిధిలో ఉన్న అర్హులైన ప్రతివారు ఓటరు జాబితాలో నమోదవ్వాలని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆమె జిల్లాలోని చోడవరం, బుచ్చయ్యపేట మండలం సీతయ్య పాలెం, తైపూడి అవికవమతం మండలం తోటకూర పాలెం గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఏమైనా ఫిర్యాదులు వచ్చినట్లయితే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతపై కేంద్రీకరించాలన్నారు. బి ఎల్ ఓ రిజిస్టర్ లను పరిశీలించారు. దివ్యాంగుల వోటర్ నమోదులో వారి కేటగిరీని నమోదు చేయాలన్నారు. ఈ పర్యటనలో తాసిల్దార్లు తిరుమల బాబు అరుణ్ బాబు మహేష్ ఎంపీడీవో ఎలక్షన్డిటి తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపుకు డాక్యుమెంటేషన్ తప్పనిసరి

## 18-19 సం.ల ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఓటర్ల తొలగింపుకు పక్కా డాక్యుమెంటేషన్ ఉంటేనే ఓటర్ల జాబితాలో తొలగింపు చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన జిల్లాలోని కే.కోటపాడు, దేవరాపల్లి, చీడికాడ, మాడుగుల మండల కేంద్రాలలో స్పెషల్ క్యాంపైన్ డే సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద జరుగుతున్న ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపుల ప్రక్రియను తనిఖీ చేశారు. బి ఎల్ వో రిజిస్టర్ లను పరిశీలించారు. గ్రామాలలో, ఓటు హక్కు పొందే 18-19 సం.ల యువతీ యువకులను గుర్తించి వారి పేర్లను తప్పక నమోదు నమోదు చేయాలన్నారు. వేరొక చోటుకు నివాసం మార్చిన వారిని గురించి క్షుణ్ణంగా విచారించి, చనిపోయిన వారి విషయంలో పక్కాగా పంచనామా నిర్వహించి తొలగింపులు చేయాలన్నారు.

ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే పై అధికారులను అడిగి తెలుసుకోవా లన్నారు. బిఎల్ఓలు సమర్థ వంతంగా పనిచేసే విధంగా పై అధికారులు వారికి దిశానిర్దేశం చేయాలన్నారు. పర్యటనలో మాడుగుల నియోజకవర్గ ఈఆర్వో తాసిల్దార్లు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

# దంతులూరి దిలీప్ కుమార్‌కి ఘన సత్కారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర ప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ ను ఆదివారం తుని క్షత్రియ సేవా సమితి ఘనంగా సత్కరించింది. తుని సమీపంలో జరిగిన క్షత్రియ సేవా సమితి వన మహోత్సవాల్లో భాగంగా సీనియర్ నాయకుడైన దిలీప్ కుమార్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఇన్ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన దిలీప్ కుమార్ నీతి, నిజాయితీలతో కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా చేస్తున్న సేవలను వారు కొనియాడారు. అలుపెరగని ఆయన రాజకీయ పోరాటాన్ని అభినందించారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఉత్తమ సేవలతోనే రాజకీయాల్లో గుర్తింపు వస్తుందన్నారు. తల్లిదండ్రులంతా పిల్లల విద్యాభివృద్ధి కి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ సి వి రాజు, మాజీ ఎమ్మెల్యే అశోక్ బాబు, సంఘ అధ్యక్షులు సత్యనారాయణ రాజు, అనకాపల్లి రాజపుత్ర సమాజ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డిపీ జగన్నాథరాజు (రాజబాబు) పెనుమత్స కృష్ణంరాజు, కోశాధికారి పీ ఎస్ రాజు, దంతులూరి కళ్యాణ్ బాబు, కనుమూరి నానాజీ రాజు తదతరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణను పరామర్శించిన దాడి రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సీసీఎం పార్టీ సీనియర్ నాయకుడు ఎ.బాలకృష్ణ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నం విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలకృష్ణను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గత 20 రోజుల క్రితం బాలకృష్ణకు మైండ్ స్ట్రోక్ రావడంతో విమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. ప్రస్తుతం బాలకృష్ణ కోలుకుంటున్నారని ఆయన కుమారుడు కౌశిక్ తెలిపారు.

# కూచిపూడి నృత్య పోటీల విజేతలకు బహుమతి ప్రధానం చేసిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ల ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి విశాఖ జిల్లా కూచిపూడి నృత్య పోటీల విజేతలకు వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ చేతులమీదుగా బహుమతులు, మెమోంటోలు అందజేశారు. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి సుమారు 160 మంది కళాకారులు పాల్గొన్నారు. కూచిపూడి సబ్ జూనియర్ విభాగంలో పి.పరాస్మి (విశాఖ)ప్రథమస్థానం, డి.యాషిక (గాజువాక) రెండవస్థానం, వి.లాస్యశ్రీ (శ్రీహరిపురం) మూడవ స్థానంలో నిలిచాచు. జూనియర్స్ విభాగంలో కె.నిత్య(చోడవరం)ప్రథమ, వై.మహంతి(యలమంచిలి)రెండు, గీతిక(సింధియా)మూడవ స్థానాల్లో నిలిచారు. సీనియర్స్ విభాగంలో కారుణ్యశ్రీ (అనకాపల్లి) ప్రథమ, పి.హిమజ (శ్రీహరిపురం)రెండు, ప్రగన్యశ్రీ (పెందుర్తి) మూడవ స్థానాల్లో నిలిచారు. కూచిపూడి గ్రూప్పు విభాగంలో మొదటిస్థానంలో విశాఖపట్నం, రెండస్థానంలో అనకాపల్లి, మూడవ స్థానం అచ్చుతాపురం గ్రూపులు నిలిచారు. ఫోక్ గ్రూప్పు విభాగంలో మొదటిస్థానం అనకాపల్లి, రెండవస్థానం యలమంచిలి, మూడవస్థానం శ్రీహరిపురం గ్రూప్పు నిలిచారు. పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి మెడల్, సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అములోజు శ్రీను, కొణతాల రాజు, తరుణీ వాణీ, చింతా లక్ష్మాజీ, ఇంటి త్రినాథ్, బుద్ద స్పందన, పోటీల న్యాయనిర్ణేతలుగా గీతగాయత్రి, ప్రసన్నలక్ష్మి వ్యవహరించారు.

# అమరగాయకులు ఘంటసాల 101 వ జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక సిద్ధార్థ సోషల్ సర్వీసెస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ కార్యాలయంలో అమరగాయకులు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వర రావు 101 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ముందుగా ఘంటసాల చిత్ర పటానికి సంస్థఅధ్యక్షులు బల్లానాగభూషణం పూలమాల వేసి ఘన నివాళి లర్పించారు.ఈ సందర్భముగా బల్లా మాట్లాడుతూ ఘంటసాల తన గానం ద్వారా తెలుగు జాతి కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన గొప్ప మహనీయ గాయకుడని,అలాగే ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన సమరయోధుడని ఆయన ఆలపించిన భగవద్గీత,పుష్ప విలాపం,కుంతీ విలాపం, ఈ నాటికి,ఏ నాటికి ప్రజల హృదయాలలో నిలిచి ఉంటాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిద్దార్థ సంస్థ కార్యవర్గ సభ్యులు పట్నాల కృష్ణ మోహన్,రొబ్బి మల్లేశ్వర రావు, ఘంటసాల అభిమానులు కొత్తూర్తి రామారావు,కాలెపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికలతో ఆన్‌లైన్ వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆధునిక సాంకేతికతల వల్ల ఆన్‌లైన్ వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖాధికారిణి (డీఇవో) మురారి వెంకట లక్ష్మమ్మ పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో జన శిక్షణా సంస్థాన్ సహకారంతో టైలరింగ్, బ్యూటీషియన్ (బ్యూటీ కేర్), కంప్యూటర్ ఉచిత తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంకేతికతల ద్వారా ప్రయోజనాలను అందిపుచ్చుకోవడం ఎంత అవసరమో, మోసాలకు చిక్కకుండా జాగ్రత్త పడటమూ అంతే కీలకమని, అందుకు కంప్యూటర్ అక్షరాస్యత ఎంతో అవసరమన్నారు. మహిళలు, గ్రామీణుల్లో డిజిటల్ అక్షరాస్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో జరుగుతున్న ఉచిత శిక్షణా తరగతుల ను డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి 'ప్రధానమంత్రి గ్రామీణ్ డిజిటల్ సాక్షరతా అభియాన్' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి రంగంలో ప్రోత్సహించేందుకు టైలరింగ్, బ్యూటీషియన్ (బ్యూటీ కేర్), కంప్యూటర్ ఉచిత శిక్షణా తరగతులు దోహదపడతాయన్నారు.జన శిక్షణా సంస్థాన్ (జెఎస్ఎస్) చైర్మన్ సీ.ఏ. రామరాజు మాట్లాడుతూ శిక్షణా కాలంలో స్టేషనరీ, మెటీరియల్‌ను ఉచితంగా అందిస్తామన్నారు. ప్రతి రోజూ మూడు గంటలు శిక్షణ నైపుణ్యాన్ని నేర్పిస్తామన్నారు. శిక్షణలోనైపుణ్యం సాధించిన అభ్యర్థులకు సర్టిఫికేట్లు కూడా జారీ చేస్తామమని ఆయన చెప్పారు. శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ 2025 నాటికి ప్రపంచవ్యాప్తంగా 8.5 కోట్ల ఉద్యోగాలు మనుషుల చేతుల్లోంచి జారిపోయి యాంత్రీకరణ దిశగా వెళతాయని, కొత్తగా 9.7 కోట్ల ఉద్యోగాలు వస్తాయని ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) అంచనా వేసినదని ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జె ఎస్ ఎస్ డైరెక్టర్ కె నాయుడు,కాండ్రేగుల సత్యనారాయణ, కాండ్రేగుల జగ్గారావు, మల్ల బాబు నాయుడు, బొడ్డేడ జగప్పారావు టైలరింగ్ శిక్షకురాలు ప్రేమలత తదితరులు పాల్గొన్నారు

# అల్జీమర్స్‌పై అవగాహనా సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డిమెన్షియా రావడానికి ప్రధాన కారణం అల్జీమర్స్ అని ఆంధ్ర మెడికల్ కాలేజీ న్యూరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు తెలిపారు.ఆదివారం విశాఖలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, డిమెన్షియా ఇండియా అలయన్స్,స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ సంయుక్తంగా డిమెన్షియా పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సమావేశంలో అతిధిగా పాల్గొన్న డాక్టర్ కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డిమెన్షియా ముందుగానే గుర్తించినట్లయితే సమర్థవంతమైన చికిత్స తో నయం చేసుకోవచ్చన్నారు.గాయత్రీ విద్యా పరిషత్ మెడికల్ కాలేజ్ సైక్రియాట్రీ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ ఎన్ రాజు, డిమెన్షియా ఇండియా అలయన్స్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్ ఎస్ రాజు లు మాట్లాడుతూ డిమెన్షియా మెదడులోని నరాల కణాలను దెబ్బతీస్తుందని, ఇది మెదడులోని అనేక ప్రాంతాల్లో సంభవించవచ్చన్నారు. డెమెన్షియా మెదడులో ప్రభావిత ప్రాంతంపై ఆధారపడి ప్రజలను భిన్నంగా ప్రభావితం చేస్తుందన్నారు.వయస్సు,మానసిక క్షీణత వల్ల డిమెన్షియా కు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎల్పీజీ డివిజనల్ సేల్స్ హెడ్ వై రవికుమార్,ఇన్కమ్ టాక్స్ అడిషనల్ కమిషనర్ ఎన్ గోపాల కృష్ణ,స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ చైర్మన్ జీ సాంబశివరావు తదితరులు సదస్సుకు అతిథులుగా హాజరయ్యారు. అధికసంఖ్యలో వృద్దులు ఈ సదస్సులో పాల్గొని డెమెన్షియా పై తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై అవగాహన పెంచుకున్నారు.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణం)



**ఇరువది మూడవ రోజు పారాయణము**
**పంచదశాధ్యాయము**

తూ అప్పుడా ముని - కరుణాకరమైన దృష్టులను ప్రసరిస్తూ ఆ ఋషి ఆకాశం వంక చూశాడు. వెంటనే ఇద్దరు వానరులు వచ్చారు. ముని వారికి కనుబొమలతోనే కర్తవ్యాన్ని ఆజ్ఞాపించాడు. ఆ రెండు కోతులూ మళ్లీ ఆకాశానికి ఎగిరి అతి స్వల్ప కాలంలోనే తెగ వేయబడిన జలంధరుడి చేతులనూ, మొండెమునూ, తలనూ తెచ్చి వారి ముందుంచాయి. తన భర్త ఖండితావయవాలను చూసి బృంద ఘోల్లుమని ఏడ్చింది. అక్కడే వున్న ఋషి పాదాలపై పడి - తన భర్తను బ్రతికించవలసిందిగా ప్రార్థించింది. అందుకా ముని నవ్వుతూ 'శివోపహతులైన వాళ్లని బ్రతికించడం ఎవ్వరికీ సాధ్యం కాదు, అయినా నాకు నీ పట్ల ఏర్పడిన అవ్యాజమైన కరుణ వలన తప్పక బ్రతికిస్తాను' అంటూనే అంతర్హితుడయ్యాడు. అతనలా మాయమైందే తడవుగా జలంధరుడి అవయవాలన్నీ అతుక్కుని, అతడు సజీవుడయ్యాడు. ఖిన్నురాలై వున్న బృందను కౌగిలించుకుని, ఆమె ముఖాన్ని పదే పదే ముద్దాడాడు. పునర్జీవితుడైన భర్తపట్ల అనురాగంతో బృంద పులకరించి పోయింది. వారిద్దరూ ఆ వనంలోనే వివిధ రకాలుగా సురత క్రీడలలో మునిగిపోయారు. మరణించిన మనోహరుడు మరలా బ్రతికి వచ్చాడనే ఆనందంలో- బృంద వెంటనే గుర్తు పట్టలేక పోయినా- ఒకానొక సురత సుఖానంతరం ఆమె అతనిని విష్ణువుగా గుర్తించి వేసింది. మగని వేషంలో వచ్చి తన పాతివ్రత్యాన్ని మంటగలిపిన ఆ మాధవునిపై విపరీతంగా ఆగ్రహించింది. 'ఓ విష్ణుమూర్తీ! పర స్త్రీగామివై చరించిన నీ ప్రవర్తన నిందింపబడును గాక! నీ మాయతో ఇతః పూర్వం కల్పించిన వానరులిద్దరూ రాక్షసులై జన్మించి నీ భార్యనే హరించెదరుగాక! నువ్వు భార్యా వియోగ దుఃఖితుడవై, నీ శిష్యుడైన ఆదిశేషునితో సహితుడవై అడవులలో, పడి తిరుగుతూ వానర సహాయమే గతియైన వాడివి ఆ గురువుగాక!' అని శపించి, తన నఖిలషిస్తూ చేరువవుతూన్న శ్రీహరి నుండి తప్పుకుని, అగ్నిని కల్పించుకుని, అందులో పడి బూడిదై పోయింది. అందుకు చింతించిన విష్ణువు మాటి మాటికీ ఆ బృందనే స్మరించసాగాడు. నిలువునా కాలిపోయిన ఆమె యొక్క చితాభస్మాన్ని తన తనువంతా పూసుకుని విలపింపసాగాడు. సిద్ధులు, ఋషులు - ఎందరెన్ని విధాల చెప్పినా విష్ణువు శాంతిని పొందలేకపోయాడు. అశాంతితో అల్లాడిపోసాగాడు.

**పదునైదవ, పదునారవ అధ్యాయములు**
**ఇరువది మూడవ (బహుళ అష్టమి) రోజు**
**పారాయణము సమాప్తము**

## ఈ డ్రింక్స్ ఖాళీ కడుపుతో తాగితే బరువు తగ్గడంతో పాటు, శరీరంలో చెత్త తొలగుతుంది..!



పేలవమైన జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు, అనారోగ్యాల కారణంగా మన శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. మన బాడీలో టాక్సిన్స్ ఎక్కువైతే.. శరీర భాగాల పనితీరుపై ప్రభావం పడుతుంది. మనం ఆరోగ్యంగా ఉండటానికి, శరీరాన్ని క్లీన్ చేయడం చాలా అవసరం. డీటాక్సిఫికేషన్ మన రక్తాన్ని శుద్ధి చేస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. బాడీ డీటాక్సిఫికేషన్ హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది, నిద్రను మెరుగుపరుస్తుంది, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. డిటాక్సిఫికేషన్ శరీర జీవక్రియను మెరుగుపరుస్తుంది. డీటాక్సిఫికేషన్ కిడ్నీలు, లంగ్స్, లివర్ వంటి ముఖ్యమైన అవయవాల్లో పేరుకున్న వ్యర్థాలను శుభ్రపరచడంలో సహాయపడుతుంది. కొన్ని డిటాక్స్ డ్రింక్స్ మన శరీరంలోని వ్యర్థాలను తొలగించడానికి తోడ్పడతాయి. ఇవి టాక్సిన్స్ తొలగించడానికే కాదు, కేలరీలను తగ్గించి, బరువ తగ్గడానికీ సహాయపడతాయి.

**వట్టివేరు డ్రింక్..** మన బాడీని కూల్ చేసే డ్రింక్స్ మనం ఎక్కువగా ప్రిఫర్ చేస్తూ ఉంటాం. మన శరీరాన్ని కూల్ చేయడానికి వట్టివేరు డ్రింక్ అద్భుతంగా పని చేస్తుంది. ఇది శరీరానికి చలువ చేస్తుంది. ఇవి సహజసిద్ధంగా విష వ్యర్థాలు, విష సూక్ష్మక్రిములతో పోరాడుతుంది. వెట్టివేరులో ఐరన్, మాంగనీస్, విటమిన్ బి6 వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో, హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో సహాయపడతాయి. వట్టి వేరు డ్రింక్ తాగితే శరీరంలోని ఫ్రీ రాడికల్స్ తొలగుతాయి. ప్రతి రోజు ఉదయం వట్టివేరును నీళ్లలో మరిగించి.. ఖాళీ కడుపుతో తాగితే శరీరంలోని టాక్సిన్స్ బయటకు వెళ్తాయి, బరువు కూడా తగ్గుతారు. నిద్రలేమి సమస్య నుంచీ ఉపశమనం లభిస్తుంది. వట్టివేరులోని యాంటీసెప్టిక్ గుణాలకు లివర్, కిడ్నీలోని వ్యర్థాలను ఫిల్టర్ చేసే సామర్థ్యం ఉంటుంది. ఈ డ్రింక్ బరువు తగ్గడానికీ సహాయపడుతుంది.

**ధనియాల టీ..** ధనియాల టీ జీర్ణఎంజైమ్‌లను ప్రేరేపిస్తుంది. మన జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ధనియాలలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. ధనియాలలో పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్లు ఎ, కె , సి పుష్కలంగా ఉంటాయి. ధనియాలు.. మూత్రవిసర్జనకు సహాయపడతాయి. ఇవి శరీరంలో పేరుకున్న టాక్సిన్స్‌ను మూత్రం ద్వారా తొలగిస్తాయి. ధనియాలు.. జీవక్రియను నియంత్రించడంలో సహాయపడతాయి. వీటిలో ఉండే.. ఫైబర్ కడుపును నిండుగా ఉంచుతుంది. త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. ఇది మీరు రాత్రి 1 గ్లాస్ నీటిలో 2 చెంచాల ధనియాలు వేసి నానబెట్టండి. ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీళ్లు తాగితే మంచిది. ధనియాల టీ తాగిన తర్వతా.. వర్కవుట్ చేస్తే శరీరంలోని వ్యర్థాలన్నీ చెమట ద్వారా బయటకు వెళ్లిపోతాయి.

**జీలకర్ర, నిమ్మరసం..** జీలకర్ర శరీర జీవక్రియను మెరుగుపరుస్తుంది. గట్ ఆరోగ్యానికి సహాయపడుతుంది. శరీరంలోని అదనపు క్యాలరీలను బర్న్ చేస్తుంది. జీలకర్రలోని గుణాలు.. శరీరంలోని అధిక కొవ్వును కరిగిస్తాయి. జీలకర్రలో పొటాషియం, కాల్షియం, కాపర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. రాత్రి పూట ఒక గ్లాస్ నీటిలో 1 స్పూన్ జీలకర్ర వేసి నానబెట్టి. ఉదయాన్నే మరిగించి ఫిల్టర్ చేయండి. అది గోరువెచ్చగా అయిన తర్వతా, నిమ్మరసం వేసి ఖాళీకడుపుతో తాగండి.

**దాల్చిన చెక్క..** దాల్చిన చెక్క జీవక్రియలను యాక్టివ్ చేస్తుంది, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. దాల్చిన చెక్కలోని గుణాలు.. శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. దాల్చిన చెక్కలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. .ఇవి ఆకలిని నియంత్రిస్తాయి,బరువు తగ్గడంలో తోడ్పడతాయి. దాల్చిన చెక్కలో విసెరల్ కొవ్వును కరిగిస్తుంది. జలుబు, అలర్జీలను నివారిస్తుంది. దాల్చిన చెక్కలోని యాంటీ-మైక్రోబయల్ లక్షణాలు.. మూత్రాశయ ఇన్ఫెక్షన్ల చికిత్సకు ఔషధంలా పనిచేస్తాయి.

**మెంతులు..** మెంతులలో ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, విటమిన్ బి6, ప్రొటీన్, ఫైబర్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. దీనిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ముఖ్యంగా మెంతులలోని సపోనిన్లు, ఫైబర్ జీర్ణక్రియకు మేలు చేస్తాయి.

## ఉదయాన్నే మీ చేతులు గట్టిగా మారి నొప్పి ఉంటోందా..



వయసు పెరిగే కొద్దీ వచ్చే సమస్యలో ఆస్టియో ఆర్థరైటిస్ కూడా ఒకటి. మహిళల్లో ఎక్కువగా ఈ సమస్య ఉంది. దీనికి కారణాలు స్పష్టంగా తెలియదు. అయితే, ఎక్కువ బరువు కారణంగా ఈ సమస్య వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎంత బరువు ఉంటే అంతే ప్రమాదం ఉంటుంది. పెరిగిన బరువు కాళ్ళపై ఒత్తిడిని పెంచి సమస్యని తీవ్రంగా మారుస్తుంది. అదే విధంగా కొవ్వు కణజాలం, మీ కీళ్ళలో, చుట్టుపక్కల హానికరమైన మంటను కలిగించే ప్రోటీన్స్‌ని ఉత్పత్తి చేస్తుంది.

**కొన్ని కారణాలు..** దెబ్బలు తగలడం, ఆటలు ఆడడం, ప్రమాదంలో తగిలిన దెబ్బలు ఇవన్నీ కూడా ఆస్టియో ఆర్థరైటిస్ ప్రమాదాన్ని పెంచుతాయి. కొంతమందికి ఉద్యోగ రీత్యా సమస్య వస్తే.. మరికొంతమందికి కుటుంబంలో ఎవరికైనా ఉంటే సమస్య వస్తుంది. ఇది రోజులు గడిచే కొద్దీ తీవ్రమై కీళ్ళనొప్పులు, కీళ్ళు, మోకాళ్ళు దృఢంగా మారి రోజువారీ పనులని కష్టంగా చేస్తుంది.

WHO ప్రకారం.. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రపంచ వ్యాప్తంగా 60 ఏళ్ళు పైబడిన స్త్రీ, పురుషులిద్దరూ ఆస్టియో ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నారు. ఇది సాధారణ సమస్య. ఎక్కువగా చేతులు, మోకాళ్ళపై ఎఫెక్ట్ చూపించే ఈ సమస్యని తగ్గించుకునేందుకు కొన్ని లక్షణాల గురించి తెలుసుకుని ట్రీట్‌మెంట్ తీసుకోవాలని మాయో క్లినిక్ చెబుతోంది.

**సమస్య ఉంటే..** ఆస్టియో ఆర్థరైటిస్, డీజెనరేటివ్ జాయింట్ డిసీజ్, వేర్ అండ్ టియర్ ఆర్థరైటిస్ అని కూడా అంటారు. ఇది ఎముకల చివర్లో కీలులోని మృదులాస్థి క్షీణించడం వల్ల వస్తుంది. రోజులు మారే కొద్ది సమస్య పెరుగుతుంది. మాయో క్లినిక్ ప్రకారం చేతులు, మోకాలు, వెన్నెముకలోని కీళ్ళు ఇబ్బంది పెడతాయి.

ఆస్టియో ఆర్థరైటిస్ ఉంటే ఉదయం స్టిఫ్‌గా మారతాయి జాయింట్స్. ఆస్టియో ఆర్థరైటిస్ కారణంగా నొప్పి, స్టిఫ్‌నెస్, వాపు, చేతుల్లో కీళ్ళ సున్నితత్వం ఉంటుంది. ఈ సమస్య ఉన్నప్పుడు చేతి నొప్పి ఎక్కువగా ఉండడం, కొన్ని సార్లు స్పర్శ లేకపోవడం ఉంటుంది. దీని వల్ల వేళ్ళు వంగిపోవడం జరుగుతుంది. ఆస్టియోఫైట్స్ అని కూడా పిలిచే ఈ సమస్య కీళ్ళలో ఈ పరిస్థితి అదనపు ఎముకలు పెరిగేలా చేస్తుంది.

**ఆస్టియో ఆర్థరైటిస్ లక్షణాలు..** ఈ సమస్య లక్షణాలు ఒక్కసారిగా కనిపించవు. రోజులు మారే కొద్దీ పెరుగుతాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

కీళ్ళలో నొప్పి, దృఢత్వం, సున్నితత్వం, పట్టు కోల్పోవడం, మంటగా అనిపించడం, వాపు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..** కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి కొద్దిగా రిలీఫ్ పొందొచ్చు. యాక్టివ్‌గా ఉండడం, సరైన బరువు, కొన్ని ట్రీట్‌మెంట్స్ తీసుకోవడం, వర్కౌట్స్..

అయితే వర్కౌట్స్‌లో కొన్ని హెల్ప్ చేస్తాయి.

**వర్కౌట్స్..** ఆస్టియో ఆర్థరైటిస్‌తో బాధపడే వారు హ్యాండ్ వర్కౌట్స్ చేయడం వల్ల నొప్పి తగ్గుతుంది. పిడికిలి బిగించడం వల్ల కీళ్ళ కదలికలు మెరుగ్గా ఉంటాయి. మీ వేళ్ళను స్ట్రెయిట్‌గా పెట్టి పిడికిలి బిగుస్తుండండి. మీ బొటనవేలు చేతి లోపల ఉండాలి. ఇది గట్టిగా చేయకుండా నెమ్మదిగా చేయండి. మళ్ళీ యథస్థానానికి రండి. దీంతో పాటు ఫింగర్ లిఫ్ట్ కూడా ట్రై చేయొచ్చు.ఎలా చేయాలంటే మీ అరచేతిని టేబుల్‌పై బోర్లా పట్టండి. నెమ్మదిగా పైకి లేపి వేళ్లని మడిచి తెరుస్తూ ఉండండి. మళ్ళీ యథాస్థానానికి రండి.

**ఎవరికి వస్తుందంటే..** యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం ఎవరికి వస్తుందో చూద్దాం.

వృద్ధాప్యం, ఊబకాయం 50 ఏళ్ళు పైబడడం, అంతకంటే ఎక్కువ వయసు ఉన్న వారికి కుటుంబంలో ఆల్రెడీ ఈ సమస్య ఉన్నవారికి కీళ్ళ గాయాలు అయినవారికి ఈ సమస్య ఎక్కువగా వస్తుంది.

ఈ సమస్య వచ్చాక కాలక్రమేణా పెరుగుతుంది. గమనించకుండా వదిలేస్తే రోజువారీ పనులు కష్టంగా ఉంటాయి.

**ట్రీట్‌మెంట్..** సమస్య లక్షణాలు ఎక్కువగా ఉండి ఇబ్బంది పెడుతుంటే డాక్టర్‌ని సంప్రదించాలి. మిమ్మల్ని పరీక్షించిన డాక్టర్స్ సమస్య ఎంతలా ఉందో చూసి నొప్పుల ప్రభావాన్ని బట్టి మీకు మంచి ట్రీట్‌మెంట్‌ని సజెస్ట్ చేస్తారు. దీంతో పాటు హెల్దీ లైఫ్‌స్టైల్ చాలా ముఖ్యమని గుర్తుపెట్టుకోండి.

## డయాబెటిస్ రాకుండా నియంత్రించగలిగే మార్గాలు




ఇప్పుడు మన రోజువారీ జీవితంలో మధుమేహం అనే పదం సర్వసాధారణంగా మారింది. ఎందుకంటే మధుమేహం ఇప్పుడు సైలెంట్ కిల్లర్‌గా తయారైంది. ప్రతి ఐదుమందిలో ఒకరు మధుమేహ వ్యాధిగ్రస్తునిగా చూస్తారు. ఇది గణాంకాల ద్వారా ధృవీకరించబడింది. మధుమేహం అనేది జీవక్రియకు సంబంధించిన వ్యాధి అని మనకు ఇప్పటికే తెలుసు. దీనికి కారణం శరీరం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు లేదా ఇన్సులిన్‌ను తిరస్కరిస్తుంది. ఫలితంగా, రక్తంలో చక్కెర స్థాయి అసాధారణ స్థాయిలో పెరుగుతుంది.రక్తంలో చక్కెర స్థాయి చాలా పెరిగినప్పుడు, అలసట, తరచుగా మూత్రవిసర్జన, రోగనిరోధక శక్తి తగ్గడం మరియు గాయం మానడం ఆలస్యం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

మధుమేహం గురించిన అత్యంత దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, ఒకసారి నిర్ధారణ అయిన తర్వాత, వ్యాధి పూర్తిగా నయం కాదు. అయినప్పటికీ, దాని లక్షణాలను తగ్గించవచ్చు మరియు నియంత్రించవచ్చు. కానీ కొన్ని నిరూపితమైన మార్గాలు ఉన్నాయి, వీటిని క్రమం తప్పకుండా అనుసరిస్తే, మీ జీవితంలో మీకు మధుమేహం రాకపోవచ్చు. మీకు మధుమేహం యొక్క కుటుంబ చరిత్ర ఉంటే తప్ప. మరి మధుమేహం మీ ధరి చేరకూడదనుకుంటే మీ నిత్యజీవితంలో తప్పనిసరిగా పాటించాల్సినవి కొన్ని ఉన్నాయి.

**1. ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం :** శరీర బరువును ఆరోగ్యకరమైన స్థాయిలో ఉంచుకోవడం ద్వారా మధుమేహం మాత్రమే కాకుండా ఇతర రకాల వ్యాధుల నుండి కూడా విముక్తి పొందవచ్చు. ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదాన్ని 70 శాతం తగ్గించుకోవచ్చు.

**2. ఫైబర్ ఫుడ్స్ తినండి :** ప్రతిరోజూ కనీసం ఒక గిన్నె సలాడ్ తినండి. ఇందులో క్యారెట్, దోసకాయ, పాలకూర, టొమాటో, ఉల్లిపాయలు, వెల్లుల్లి మొదలైన వాటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ సలాడ్‌ని ప్రతిరోజూ భోజనం లేదా రాత్రి భోజనానికి ముందు తినండి. మీరు సలాడ్‌కు ఒక టీస్పూన్ వెనిగర్ కూడా జోడించవచ్చు. వెనిగర్ రక్తంలో తక్కువ చక్కెరను గ్రహించడంలో సహాయపడుతుంది. మరియు రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటే, మధుమేహం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది.

**3. నడకను పెంచండి :** మధుమేహాన్ని నివారించడంలో సహాయపడే ఉత్తమ వ్యాయామాలలో నడక ఒకటి. ప్రతిరోజూ కనీసం 40 నిమిషాలు నడవడం వల్ల మీ జీవక్రియ రేటు మీ ఇన్సులిన్ స్థాయిలను సమతుల్యంగా ఉంచడానికి సరిపోయే స్థాయిలో ఉంచుతుంది. ఫలితంగా మధుమేహం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది.

**4. ధాన్యం ఆధారిత ఆహారం తీసుకోండి :** వోట్మీల్, బార్లీ, బ్రౌన్ రైస్, మొక్కజొన్న, మిల్లెట్ మొదలైన తృణధాన్యాలతో అల్పాహారం తినండి. హోల్ గ్రెయిన్ ఫుడ్స్‌లో ఫైబర్ ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఫలితంగా మధుమేహం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. అంతేకాకుండా, తృణధాన్యాల ఆహారం మలబద్ధకం, అధిక రక్తపోటు మొదలైన వ్యాధుల నుండి కూడా కాపాడుతుంది.

**5. కాఫీ తాగండి :** రోజుకు కనీసం రెండు కప్పుల కాఫీ తాగడం వల్ల టైప్ 2 డయాబెటిస్ రిస్క్ 29% తగ్గుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే చక్కెర లేకుండా కాఫీ తాగాలి. కాఫీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఇలా చేస్తాయి.

**6. ఫాస్ట్ ఫుడ్ మానుకోండి :** ప్రస్తుతం అనేక రకాల ఫాస్ట్ ఫుడ్స్ అందుబాటులో ఉన్నాయి. అత్యాశను నిర్వహించడం అసాధ్యం కావచ్చు అని చూస్తున్నారు. కానీ ఫ్రైస్, పిజ్జా, బర్గర్స్ వంటి ఫాస్ట్ మరియు ప్రాసెస్డ్ ఫుడ్స్ తినడం వల్ల ఊబకాయం, అధిక కొలెస్ట్రాల్, జీర్ణ సమస్యలు మరియు గుండె జబ్బులు వస్తాయి. ఈ ఆహారాలు శరీరంలోని ఇన్సులిన్ స్థాయిలను కూడా ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. ఇది మధుమేహానికి దారి తీస్తుంది.

**7. దాల్చిన చెక్క తినండి :** దాల్చిన చెక్క నూనె లేదా పొడిని రెగ్యులర్ డైట్ రూపంలో తీసుకుంటే డయాబెటిస్ రిస్క్ 48% తగ్గుతుంది! అనారోగ్యకరమైన కొలెస్ట్రాల్ మరియు ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించే సహజ సామర్థ్యం దాల్చినచెక్కకు ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. మరియు ఈ రెండు మూలకాలను సహజంగా తగ్గించగలిగితే, రక్తంలో చక్కెర స్థాయి కూడా నియంత్రణలోకి వస్తుంది. మరియు మధుమేహం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది.

**8. ఒత్తిడి లేకుండా ఉండటానికి ప్రయత్నించండి :** తలనొప్పి నుండి క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల వరకు కూడా అధిక ఒత్తిడికి కారణం కావచ్చు. కాబట్టి మీరు తరచుగా చాలా ఒత్తిడికి లోనవుతున్న వారైతే, వివిధ సడలింపు పద్ధతులు మరియు యోగా వ్యాయామాలు చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోండి. ఇది మీ శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ స్థాయిని కూడా నియంత్రిస్తుంది మరియు మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**9. ధూమపానం వదిలేయండి:** ఒత్తిడి వలె, ధూమపానం అనేక తీవ్రమైన వ్యాధులకు మరొక కారణం. ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో పాటు మధుమేహం వంటి వ్యాధులకు ధూమపానం ఒకటి. కాబట్టి మీకు మధుమేహం రాకూడదనుకుంటే ఈరోజే ధూమపానం మానేయండి.

**10. నీళ్లు బాగా తాగండి.** ఇతర పానీయాలకు బదులుగా రోజులో మీరు తగినంత నీటిని తాగడం వల్ల రక్తంలో చక్కెర మరియు ఇన్సులిన్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడవచ్చు, తద్వారా మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎక్కువ సమయం నీటితో అతుక్కోవడం వల్ల చక్కెర, ప్రిజర్వేటివ్‌లు మరియు ఇతర అనవసరమైన పదార్థాలు ఎక్కువగా ఉండే పానీయాలను నివారించడంలో మీకు సహాయపడుతుంది.

## ప్రతి 15 రోజులకోసారి ఎందుకు ఫేషియల్ చేయించుకోవాలి



ప్రతి కొన్ని రోజులకొకసారి చర్మం లోతుగా శుభ్రపరచబడాలనడంలో సందేహం లేదు. దీనితో పాటు పోషకాహారం కూడా చాలా ముఖ్యం. ఫేషియల్ ఈ రెండు అవసరాలను చాలా చక్కగా తీరుస్తుంది. ఈ కారణంగానే మీరు ఏ స్కిన్ స్పెషలిస్ట్ వద్దకు వెళ్లినా ఫేషియల్ చేయించుకోమని ఖచ్చితంగా అడుగుతారు. సాధారణంగా మహిళలు నెలకు ఒకసారి లేదా రెండు నెలలకు ఒకసారి చేస్తారు. అయితే నెలకు రెండుసార్లు అంటే 15 రోజులకు ఒకసారి ఫేషియల్ చేసుకుంటే చర్మానికి మేలు జరుగుతుందని మీకు తెలుసా

**15 రోజులకొకసారి ఫేషియల్ ఎందుకు చేసుకోవాలి?**

15 రోజులకు ఒకసారి ఫేషియల్ చేయించుకోవడం వల్ల చర్మం శుభ్రపడుతుంది. ఇది దుమ్ము, ధూళి, జిడ్డు నుండి చర్మ రంధ్రాలను శుభ్రపరుస్తుంది మరియు చర్మంలో మృత కణాలను తొలగిస్తుంది. అలాగే చర్మాన్ని అందవిహీనంగా మార్చే బ్లాక్ హెడ్స్ నుండి వైట్ హెడ్స్, మొటిమలతో ఏర్పడిన మచ్చలను తొలగిస్తుంది. ఇలా చర్మానికి హాని కలిగించే వ్యర్థాలను నెలకు రెండుసార్లు తొలగిస్తే, చర్మం మరింత ఆరోగ్యంగా మరియు మెరుస్తూ ఉంటుంది.

**ఫేషియల్ గురించి నిపుణులు ఏమంటున్నారు?**

డెర్మటాలజిస్ట్ రష్మీ శెట్టి మాట్లాడుతూ.. నెలకు ఎన్నిసార్లు ఫేషియల్ చేయించుకోవాలనే విషయంలో ఎలాంటి రూల్ లేదు. మీకు పొడి చర్మం ఉన్నట్లయితే, నెలకు రెండుసార్లు ఫేషియల్ చేయించుకోవడం వల్ల మీ చర్మాన్ని తేమగా మరియు మీ ముఖం అందంగా, కాంతివంతంగా ఉంచుతుందని ఆమె చెబుతున్నారు. పొడి చర్మం ఉన్న వ్యక్తులు మూసుకుపోయిన చర్మ రంధ్రాలు లేదా వైట్ హెడ్స్ మరియు బ్లాక్ హెడ్స్ కలిగి ఉంటారు. అందుకోసం 15 రోజులకు ఒకసారి చర్మాన్ని శుభ్రం చేసుకోవచ్చని వైద్యులు తెలిపారు. అయితే సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు ఫేషియల్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి, అలాంటి చర్మం త్వరగా చికాకు పడుతుంది, దీని వల్ల సమస్యలు తలెత్తుతాయని డాక్టర్ రష్మీ సూచిస్తున్నారు.

**ఫేషియల్ ఎలా పనిచేస్తుంది** ఫేషియల్ అనేది స్కిన్ కేర్ ట్రీట్‌మెంట్, ఇది ఒక గంట నుండి గంటన్నరలోపు ప్రయోజనాలను పెంచడానికి ఉత్పత్తులు మరియు పద్ధతుల కలయికను ఉపయోగించాలి. ఇందులో ఎక్స్‌ఫోలియేషన్ ద్వారా డెడ్ స్కిన్ మరియు మలినాలను తొలగిస్తారు. దీనితో పాటు, సాఫ్ట్ గా ఉండే ఫేస్ ప్యాక్ లు మరియు క్రీములు చర్మానికి ఓదార్పు మరియు హైడ్రేషన్ ఇవ్వబడుతుంది. అలాగే, చేతితో సున్నితంగా మసాజ్ చేయడం వల్ల వృద్ధాప్య సంకేతాలను తగ్గించడానికి మరియు ముఖం యొక్క ఆకృతిని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

**ఫేషియల్ ఎలా చేసుకోవాలి?**

**స్టెప్ 1:** ముఖం క్లెన్సర్‌తో శుభ్రం చేయబడుతుంది.

స్టెప్ 2: చర్మం స్క్రబ్ ఉపయోగించి ఎక్స్‌ఫోలియేట్ చేయబడుతుంది.

**స్టెప్ 3:** చర్మంలో వ్యర్థాలను తొలగించడానికి ఒక ఫేస్ మాస్క్ ఉపయోగపడుతుంది. ఇది సుమారు 10 నుండి 15 నిమిషాలు ఉంచబడుతుంది.

**స్టెప్ 4:** ఫేషియల్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన క్రీమ్‌లతో మసాజ్ చేస్తారు. ఈ సమయంలో, మసాజ్ పద్ధతులను ఉపయోగించి చర్మాన్ని సడలించడం మరియు ముఖాన్ని ఆకృతి చేయడంపై దృష్టి కేంద్రీకరించబడుతుంది. ఇది సుమారు 20 నిమిషాల నుండి అరగంట వరకు జరుగుతుంది.

**స్టెప్ 5:** ముఖాన్ని శుభ్రపరిచిన తర్వాత, ఫేస్ ప్యాక్ అప్లై చేయాలి. ఇది దాదాపు 15 నుండి 20 నిమిషాల వరకు ఉంటుంది.

**స్టెప్ 6:** ముఖాన్ని మళ్లీ శుభ్రం చేసుకున్న తర్వాత, ఫేస్ క్రీమ్ మరియు సన్‌స్క్రీన్ అప్లై చేయాలి.

**ఇంట్లో ఫేషియల్ ఎలా చేయాలి :**

**స్టెప్ 1:** సున్నితమైన ఫేస్ వాష్‌తో మీ ముఖాన్ని శుభ్రం చేసుకోండి.

**స్టెప్ 2:** ఇంట్లో తయారు చేసిన లేదా మార్కెట్‌లో కొనుగోలు చేసిన స్క్రబ్‌తో మీ ముఖాన్ని కనీసం 5 నిమిషాల పాటు స్క్రబ్ చేయండి.

**స్టెప్ 3:** ముఖం మీద ఆవిరిని తీసుకోండి, దీని తర్వాత ఏవైనా ఉత్పత్తులు వర్తించబడతాయి, అవి బాగా గ్రహించబడతాయి.

**స్టెప్ 4:** రిచ్ మాయిశ్చరైజర్‌తో మీ ముఖాన్ని 10 నిమిషాల పాటు మసాజ్ చేయండి.

**స్టెప్ 5:** ముఖాన్ని శుభ్రపరిచిన తర్వాత, ఇంట్లో తయారుచేసిన లేదా మార్కెట్ నుండి తెచ్చిన ఫేస్ ప్యాక్‌ను అప్లై చేయండి. 15 నిమిషాలు అలాగే ఉంచండి.

స్టెప్ 6: గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసి, ఆపై క్రీమ్ రాయండి.

# ఏపీటీఎఫ్ నూతన భవన శంకుస్థాపన



శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లాశాఖ నూతన భవన శంకుస్థాపన కార్యక్రమం ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ అధ్యక్షతన తే 03. 12. 2023ది న శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట ఏపిటిఎఫ్ సీనియర్ నాయకులు బొడ్డేపల్లి అప్పయ్య, సువ్వారి అచ్చన్నాయుడు, సిహెచ్. ప్రభాకరరావు, హనుమంతు కృష్ణమూర్తి మొదలగు వారి చేతులు మీదుగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి. రఘువర్మ, ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల, ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పి పాండురంగ వరప్రసాదరావు, ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు షేక్ జిలాని, విజయనగరం పార్వతీపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుఖారి బాబు, నల్ల బాలకృష్ణ మొదలగువారు హాజరై ఉపాధ్యాయులకు చైతన్యపూరిత సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా గతంలో ఏపీటీఎఫ్ సంస్థకు విశేష సేవలందించిన సీనియర్ నాయకులకు అభినందన సత్కారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి. రఘువర్మ గారి చేతుల మీదుగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధవళ సరస్వతి, జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల సుభాష్ బాబు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల ఉపాధ్యాయుల నిర్దేశించి మాట్లాడుతూ ఏపీటీఎఫ్ రాష్ట్రంలో పోరాట సంస్థగా ఉన్నదని, ఉపాధ్యాయుల ఉద్యో గుల సమస్యలు పరిష్కారానికి ఏపిటిఎఫ్ పోరాటాలతో ఉద్యమాలతో స్పూర్తిదాయకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కప్పల భానుమూర్తి మాట్లాడుతూ ఈరోజు ఉపాధ్యాయుల జీవితాలు ఉద్యో గాలు ఏపీపీఎఫ్ పూర్వ నాయకుల త్యాగాలతో కూడి ఉన్నాయని, ఆ స్పూర్తితో ఉద్యమాల నిర్మించి విద్యారంగాన్ని సుసంపన్నం చేయాలని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాల సుభాష్ బాబు మాట్లాడుతూ శ్రీకాకుళం ఉద్యమాల పురిటి గడ్డ అని, ఆస్పూర్తితో ఉపాధ్యాయ ఉద్యమాలు నిర్మించి ఉపాధ్యాయుల జీవితాలలో వెలుగులు నింపాలని పేర్కొన్నారు.

రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పి పాండురంగ వరప్రసాదరావు మాట్లాడుతూ ఈరోజు శ్రీకాకుళంలోని ఏపీటీఎఫ్ కార్యకర్తలు నూతన ఉద్యోగుల ఉపాధ్యాయుల అవసరాలకు అవసరమైన భవన నిర్మాణానికి పూనుకోవడం పూర్తి దయకమైనదని, ఇప్పుడు కట్టబోయే భవనం భవిష్యత్తు ఉద్యమాలకు కేంద్రస్థానంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు షేక్ జిలాని పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ ఉపాధ్యక్షులు ఎల్ కరుణాకర్, పి అప్పలనాయుడు, జి భీమారావు, బి డిల్లేశ్వరరావు, కార్యదర్శులు చావలి శ్రీనివాస్, వెంకుమహంతి నవీన్ కుమార్, దాసరి రామ్మోహనరావు, డి వీరయ్య, ఎస్ చాణక్య, మక్క గంగేశ్వరి, రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్ వి అనిల్ కుమార్, కె గోపికృష్ణ, పి శ్రీరామ్మూర్తి, సదాశివుని శంకర్రావు, జి రమేష్, ఎన్ శ్రీనివాస్, బి అప్పలనాయుడు, జి రాజేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్ తమ్మినేని సూర్యనారాయణసీనియర్ నాయకులు పి లక్ష్మణరావు, బీవీ రమణ, జివి రమణ, ఆర్ గణపతి రావు నాయుడు, మజ్జి శ్రీనివాసరావు, సిహెచ్ ప్రభాకర్ రావు, టి ఎస్ ఆర్ ఆచార్యులు, కే గోవిందరావు, మెంద తౌడు, జిల్లాలోని వివిధ మండలాల నుండి హాజరైన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) లాటు నెం./క్యాటగిరి: ADVT-WAT-VSKP-OH-190-23-2 (అడ్వర్టైజింగ్ - అవుట్ ఆఫ్ హోమ్)
వివరణ: ఈస్ట్ పాయింట్ రెస్ట్ హౌస్ దగ్గర/పార్క్ హోటల్ ఎదుట/ విశాఖపట్నం వద్ద అడ్వర్టైజింగ్ హక్కులు. అడ్వర్టైజ్‌మెంట్ నిర్దేశించిన ప్రాంతంలో మాత్రమే చేయాలి. అడ్వర్టైజ్‌మెంట్‌నకు ఆఫర్ చేసే ఏరియా 1500 చ.అ.

(2) లాటు నెం./క్యాటగిరి: ADVT-WAT-VSKP-OH-192-23-2 (అడ్వర్టైజింగ్ - అవుట్ ఆఫ్ హోమ్)
వివరణ: రైల్ హౌస్ దగ్గర / విశాఖపట్నం వద్ద అడ్వర్టైజింగ్ హక్కులు. అడ్వర్టైజ్‌మెంట్ నిర్దేశించిన ప్రాంతంలో మాత్రమే చేయాలి. అడ్వర్టైజ్‌మెంట్‌నకు ఆఫర్ చేసే ఏరియా 3500 చ.అ.

(3) లాటు నెం./క్యాటగిరి: ADVT-WAT-VSKP-OH-181-23-2 (అడ్వర్టైజింగ్ - అవుట్ ఆఫ్ హోమ్)
వివరణ: విశాఖపట్నం రైల్వే హాస్పిటల్ బిల్డింగ్ కార్నర్ దగ్గర అడ్వర్టైజ్‌మెంట్ నిర్దేశించిన ప్రాంతంలో మాత్రమే చేయాలి. అడ్వర్టైజ్‌మెంట్‌నకు ఆఫర్ చేసే ఏరియా 1800 చ.అ.

(4) లాటు నెం./క్యాటగిరి: ADVT-WAT-VSKP-OH-200-23-1 (అడ్వర్టైజింగ్ - అవుట్ ఆఫ్ హోమ్)
వివరణ: అడ్వర్టైజింగ్ హక్కులు విశాఖపట్నం రైల్వే స్టేషన్ దగ్గర (ప్లాట్ ఫారం నెం-1, గేటు-1 వైపుగా) బస్ స్టాప్ పై భాగములో 3,600 చ.అ మరియు రైల్ క్లబ్ జంక్షన్ దగ్గర/విశాఖపట్నం వద్ద 600 చ.అ. మొత్తం రెండు ప్రకటనలు కొరకు ఆఫర్ చేయు ఏరియా 3600+600= 4,200 చ.అ.

రేటు యూనిట్: వార్షిక లైసెన్సింగ్ ఫీజు (అన్ని టెండర్లకు), క్రిష్యలు / రోజులు: 1827 (అన్ని టెండర్లకు), కనీస పెంపుదల: (%) 0.2 (అన్ని టెండర్లకు), లాటు స్టేటస్: డ్రాఫ్ట్ క్యాటలాగ్ నందు కొత్తవి (అన్ని టెండర్లుకు).

లాటు ప్రారంభ తేదీ & సమయం: 08.12.2023న 1100 గంటలకు (అన్ని ఇ.నెంబర్లుకు). లాటు ముగింపు తేదీ & సమయం: 08.12.2023న 1130 గంటలకు (ఇ.నెం. 1 కొరకు), 08.12.2023న 1140 గంటలకు (ఇ.నెం. 2 కొరకు) 08.12.2023న 1150 గంటలకు (ఇ.నెం. 3 కొరకు) & 08.12.2023న 1200 గంటలకు (ఇ.నెం. 4 కొరకు)

ఇ-టెండరు డాక్యుమెంట్‌తోపాటు పూర్తి వివరాలు లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in

డివిజనల్ కమర్షియల్ మేనేజర్/, వాల్తేరు

PR-841/O/23-24


## యుద్ధ వీరులకు కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున నివాళి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 1971లో జరిగిన యుద్ధంలో అశువులుబాసిన యుద్ధ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున నివాళు లర్పించారు. వీరుల త్యాగాలకు గుర్తుగా నేవీ డేను పురస్కరించుకొని బీచ్ రోడ్డులోని విజయ స్థూపం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ క్రమంలో నావికా దళం సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విజయ స్థూపం వద్ద పూలదండలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. తూర్పు నౌకాదళ అధిపతి, వైస్ అడ్మిరల్ రాజేశ్ పెండార్కర్, పోలీస్ కమిషనర్ ఎ. రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, విశ్రాంత నేవీ అధికారి, అడ్మిరల్ టి. సుధాకర్ ఇతర అధికారులు యుద్ధ వీరుల త్యాగాలను స్మరించుకొని శ్రద్ధాంజలి ఘటించారు.

## వినియోగదారుల చట్టం పరిధిలో ఈ కామర్స్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ కామర్స్ లావాదేవీలు వినియోగ దారుల చట్టం పరిధిలోకి వస్తాయని కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. బాలాజీ గార్డెన్స్ లే అవుట్ వేల్ఫేర్ అసోసియేషన్, బాలాజీ గార్డెన్స్ నార్త్ రెసిడెంట్స్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బాలాజీ గార్డెన్స్ కమ్యూనిటీ హాలులో 'ఆన్‌లైన్ కన్స్యూమర్స్- వినియోగదారుల రక్షణ చట్టం'పై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వస్తువులు కొనుగోలు, సేవల్లో నష్టపోయిన బాధితులు నివసిస్తున్న ప్రదేశం నుంచే న్యాయం, నష్టపరిహారం కోసం వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. డిజిటల్ లావాదేవీల్లో సాంకేతిక పద్ధతులను సద్వినియోగం చేసుకోవాలని, 'మధ్యవర్తిత్వం' ద్వారా వినియోగదారుల సమస్యలను పరిష్కరించుకోవచ్చని, డిజిటల్ మార్కెటింగ్, డిజిటల్ ఫైనాన్స్, డిజిటల్ చెల్లింపు పద్ధతులు, సైబర్ నేరాలు, పరిష్కారాల గురించి విషయ పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. వస్తువుల నాణ్యత, భద్రతల బాధ్యత తయారీ, ఉత్పత్తి, విక్రయదారులపై విధిగా ఉంటుందన్నారు. వినియోగదారుల హక్కుల ఉల్లంఘన, అనైతిక వ్యాపార విధానాలు, తప్పుడు ప్రకటనల వల్ల మోసపోతే వినియోగ దారుల కమిషన్లను ఆశ్రయిం చా లని విజ్ఞప్తి చేశారు. మోసపోయిన వినియోగ దారులు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ నంబర్ 1915 లేదా ఏపీ ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ నంబర్ 1967లకు ఫిర్యాదు చేయాలని కాండ్రేగుల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హాల్‌మార్క్ బంగారు ఆభరణాల స్వచ్ఛత, తూనికల్లో తేడాలు, కొలతల్లో మోసాలు, ఆన్‌లైన్ కన్స్యూమర్స్, వినియోగదారుల రక్షణ చట్టం లక్ష్యాలు, ప్రయోజనాలు, వినియోగదారుల కమిషన్ల తీర్పులుపై ఆయన అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ సేఫ్ గార్డింగ్ సొసైటీ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, బాలాజీ గార్డెన్స్ నార్త్ రెసిడెంట్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.సబ్రహ్మణ్యవర్మ, వినియోగ దారుల సంఘాల ప్రతినిధులు కె.వి.ఎస్.కృష్ణ అప్పారావు, బి. విశ్వనాధ రాజు, జి.ఎస్. చలం, డి.ఎస్.వి. యతిరాజు, కె.బి.ఎన్.ఎన్.ఎన్.రాజు, వి.వెంకటరాజు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) టెండరు ప్రకటన నెం. WAT-TRD-24-23-24, తేదీ. 28.11.2023
పని పేరు మరియు ప్రదేశం: వాల్తేరు డివిజన్ బొర్రాగుహలు-భేజా సెక్షన్ నందు ప్రస్తుతమున్న కాలంచెల్లిన మరియు త్రుప్పుపట్టిన కాంటిలివర్ అసెంబ్లీస్ రీప్లేస్‌మెంట్ చేయుట.
టెండరు విలువ: ₹2,46,54,850/-.
బయానా: ₹2,73,300/-.

(2) టెండరు ప్రకటన నెం. WAT-TRD-34-23-24, తేదీ. 28.11.2023
పని పేరు మరియు ప్రదేశం: వాల్తేరు డివిజన్ యొక్క డిజిల్ లోకో షెడ్/విశాఖపట్నం వద్ద లెస్ట్ ఓవర్ లైన్లు యొక్క ఎలక్ట్రిఫికేషన్.
టెండరు విలువ: ₹1,08,72,268.10.
బయానా: ₹2,04,400/-.

పని పూర్తి చేయు కాలం: 10 నెలలు (రెండు టెండర్లు కొరకు)

టెండర్లు ముగింపు తేదీ & సమయం: (రెండు టెండర్లు కొరకు) 19.12.2023న 1500 గంటలు.

పూర్తి వివరములు & టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (TRD), వాల్తేరు

PR-844/O/23-24


## తుఫాను ప్రాంతాల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్



కాకినాడ, (విశాఖ సమాచారమ్): తుపాను తో జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా , ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ లు కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని కోర్టు హాల్ నుండి పాల్గొన్నారు.

ఈ సంధ్భంగా జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుపాను తీరానికి 300 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున కాకినాడ జిల్లాపై ప్రభావం చూపే అవకాశం ఉందని కలెక్టర్ అన్నారు. అత్యవసరంగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించాలన్నరు .

అలాగే గర్భిణీలను వైద్యశాలలకు తరలించాలని సూచించారు. భారీ వర్షాల సూచనతో లోతట్టు ప్రాంతాల నుంచి ప్రజలను యుద్ధ ప్రాతిపదికన తరలించాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాలలో తాగునీరు, భోజనం కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తుపాను షెల్టర్లు సిద్ధం చేయాలన్నారు.

పునరావాస కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆ కేంద్రాలలో పారిశుద్ధ్యం, వైద్యం కొరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

విపత్తును ఎదుర్కొని మండల స్థాయిలో తక్షణమే పునరుద్ధరణ కార్యక్రమాల నిర్వహణకు బృందాలను నియమించాలన్నారు. తీర ప్రాంతా మండలలోని అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రహదారులపై చెట్లు కూలితే తక్షణమే తొలగించడానికి కటింగ్ యంత్రాలు, జెసిబి లు, విద్యుత్ స్తంభాల పునరుద్ధరణకు బృందాలు చర్యలు తీసుకోవాలన్నారు. రవాణాశాఖ, ఆర్ అండ్ బి, ట్రాన్స్కో, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, పంచాయతీ రాజ్, ఎంపీడీవోలు బృందంలో ఉంటారని చెప్పారు.

భారీ వర్షాలకు పంట కోసం రైతులు నష్టపోకుండా ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. కోయకుండ ఉన్న పంటలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. పొలాలలో నీరు వలన ఆయా పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

మత్స్యకారులు ఎవరు సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు, మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు అందరూ తమ తమ ప్రాంతాలలోని అందుబాటులో ఉండి ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఇంకా రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు .

ఈ సమావేశంలో జిల్లా ఎస్ పి ఎస్ .సతీష్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఓటమికి కారణమిదే

ఐదు రాష్ట్రాల అసెంబ్లీలకు తాజాగా జరిగిన ఎన్నికల్లో కేంద్రంలో అధికార పార్టీ బీజేపీ సాధించిన విజయాలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ భిన్నంగా స్పందించారు. మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపుకు గల కారణాలపై మమత తనదైన శైలిలో విశ్లేషణ చేశారు. ఇండియా కూటమిలో కాంగ్రెస్ పార్టీతో భాగస్వామిగా ఉన్న టీఎంసీ అధినేత్రి.. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

మూడు రాష్ట్రాల్లో బీజేపీ సాధించిన విజయాలపై స్పందించిన మమతా బెనర్జీ.. ఇది కాంగ్రెస్ పార్టీ ఓటమేనని, ప్రజలది కాదన్నారు. ముఖ్యంగా హిందీ రాష్ట్రాల్లో జరిగిన మూడు అసెంబ్లీ



ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి, ఇండియా ప్రతిపక్ష కూటమిలో గుబులు రేపింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ సొంతంగా ఎన్నికల్లో పోరాడాలన్న నిర్ణయం ఓట్ల విభజనకు ఎలా దారితీసిందో మిత్రపక్షాలు గుర్తుచేస్తున్నాయి.

ఇండియా కూటమిలో ఇతర పార్టీలతో సీట్ల పంపకం లేకపోవడం వల్లే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిందని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ విశ్లేషించారు. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కూడా కాంగ్రెస్ ఓటమిపై స్పందిస్తూ.. ప్రాంతీయ పార్టీలు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బీజేపీపై పోరాటానికి నాయకత్వం వహించాలని సూచించారు. మూడు రాష్ట్రాల్లో ఇండియా కూటమి పార్టీల మధ్య పొత్తుల్లేకపోవడం వల్లే నష్టపోయినట్లు తెలిపారు.

తెలంగాణను కాంగ్రెస్ గెలుచుకుందని, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లను కూడా గెల్చుకునేది కానీ.... కొన్ని ఓట్లను ఇండియా పార్టీలు చీల్చుకున్నట్లు మమతా బెనర్జీ తెలిపారు. ఇది వాస్తవం అన్నారు. తాము ఆయా రాష్ట్రాల్లో సీట్ల పంపకం చేసుకుందామని ప్రతిపాదించినట్లు మమత గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ అంగీకరించకపోవడం వల్ల ఓట్ల విభజన జరిగి ఓడిపోయిందని మమత వెల్లడించారు.

# తుఫాను ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మిచాంగ్ తుపానుకు జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో ఆయన సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన మిచాంగ్ తుపాను జిల్లాపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వివిధ శాఖల జిల్లా అధికారులు యంత్రాంగాన్నంతా అప్రమత్తం చేయాలన్నారు. విపత్తు ముగిసిన వెంటనే పునరుద్ధరణ కార్యక్రమాల నిర్వహణకు మండల స్థాయిలో బృందాలను నియమించామన్నారు. మండలలోని అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రహదారులపై చెట్లు కూలితే తక్షణమే తొలగించడానికి కటింగ్ యంత్రాలు, జెసిబి లు, విద్యుత్ స్తంభాల పునరుద్ధరణకు బృందాలు సిద్ధం చేసుకోవా లన్నారు. రవాణాశాఖ, ఆర్ అండ్ బి, ట్రాన్స్కో, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, పంచాయతీ రాజ్, ఎంపీడీవోలు బృందంలో ఉంటారని చెప్పారు. పునరావాస కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆ కేంద్రాలలో పారిశుద్ధ్యం, వైద్యం కొరకు ప్రత్యేక బృందాల ఏర్పాటు చేయాలన్నారు. తుఫాను తర్వాత గ్రామాలలో అనారోగ్య పరిస్థితులు తలెత్తకుండా ప్రతిరోజు తగిన పారిశుధ్య పనులు నిర్వహించాలని పంచాయతీ అధికారిని ఆదేశించారు. గ్రామాలలో తక్షణ వైద్య సదుపాయాలకు ఆశాలను, అవగాహన కల్పించేందుకు అంగన్వాడి కార్యకర్తలను వినియోగించాలన్నారు. సచివాలయ ఉద్యోగులను, వాలంటీర్లను కూడా భాగస్వామ్యులను చేయాలన్నారు. భారీవర్షాలకు పంటలకు, తోటలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. నష్టం జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి రైతులకు తెలియజేయాలని వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ అదనపు ఎస్పీ విజయ భాస్కర్, జిల్లా వ్యవసాయాధికారి మోహనరావు, ఉద్యానవనాధికారి ప్రభాకర్ రావు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఏ హేమంత్, సి పి ఓ జి రామారావు ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డీఎస్‌ఓ కేవీఎల్ఎన్ మూర్తి, డి.ఎం. జయంతి డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు మత్స్యశాఖ డిడి పి. ప్రసాద్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లక్ష్మి డీఈవో వెంకట లక్ష్మమ్మ పంచాయతీరాజ్ ఈఈ వీరంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మోహ పరిచిన నేవీ బ్యాండ్

## ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి అమర్నాథ్ దంపతులు




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నేవీ డే ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక సాముద్రిక నావెల్ ఆడిటోరియంలో నిర్వహించిన ఇండియన్ నేవీ సింఫోనిక్ బ్యాండ్ కన్సర్ట్ ప్రేక్షకులను సమ్మోహనపరిచింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఆయన సతీమణి హిమగౌరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమర్నాథ్ దంపతులకు తూర్పు నౌకాదళ అధిపతి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్కర్, ఆయన సతీమణి, 'నవ' ఈస్టర్న్ రీజియన్ ప్రెసిడెంట్ సంధ్య పెండార్కర్ ఘన స్వాగతం పలికారు. కమాండర్ మనోజ్ సభాష్టియన్, లెఫ్టినెంట్ కమాండర్ జె.పద్మనాభన్ నేతృత్వంలో సాగిన వాద్య విన్యాసం ప్రేక్షకులను మైమరిపించింది. కళాకారుల వాద్య విన్యాసాలకు ప్రేక్షకులు హర్షధ్వానాలతో అభినందించారు. అనంతరం మంత్రి అమర్నాథ్ వాద్య కళాకారులను సత్కరించారు. అదేవిధంగా అమర్నాథ్ దంపతులను రాజేష్ పెండార్కర్ జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేవీ అధికారులు, నౌక దళ రిటైర్డ్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక సాధికార బస్సు యాత్ర వాయిదా

రావికమతం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గం వడ్డాది గ్రామం లో రేపు జరిగే వైస్సార్సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర జరగవలసి ఉంది.అయితే మీచాంగ్ తుఫాను ప్రభావం ఎక్కువ గా ఉండటం తో చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ బస్సు యాత్ర వాయిదా వేయటం జరిగిందని ఇంకో రెండు రోజులు లో యాత్ర మరల ప్రారంభం చేసే సమయం చెప్పటం జరుగుతుందని ఎమ్మెల్యే ధర్మశ్రీ తెలిపారు.

# అంగ రంగ వైభవంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం







**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం తోట గురువు ఎర్నిమాంబ ఆలయం దగ్గరలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో దివ్యాంగులు ఆత్మ న్యూనతా భావాన్ని పక్కన పెట్టి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని విశాఖ సమాచారమ్ దినపత్రిక ఎడిటర్ సూరంపూడి వీరభద్ర రావు అన్నారు. ఆదివారం దివ్యాంగుల సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో అయన పాల్గొని వారిలో ఉత్తేజం నింపారు.డాక్టర్ కేజీబీఎస్ మూర్తి మాట్లాడుతూ దివ్యాంగులమనే భావన ప్రక్కనపెట్టి ఆత్మస్థైర్యం తో ముందుకు సాగాలని సూచించారు. ప్రపంచంలో ఎంతోమంది దివ్యాంగులు ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారు, వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన గంటి రవికుమార్, వాసు వీరం దరికీ భోజన సదుపాయం కల్పించారు. అల్విికెన్ అసోసియేషన్ గోపి దివ్యాంగులకు కళ్లద్దాలు పంపిణీ చేసారు.డాక్టర్ బీవీకే రాజు,గోపాల కృష్ణ,దివ్యాంగుల సేవ సంఘం అధ్యక్షుడు ఒమ్మి రామ రాజు, మోహన్, నాగేంద్ర, గురుమూర్తి, గంగరాజు, విశాఖ సమాచారమ్ దినపత్రిక విలేకరులు అయిన సుధాకర్,తులసి రామ్, ఎస్కే కుదాభాష, అనంత్, రఘునాథ్ పండా తదితరులు ఈ కార్యక్రమాన్ని దగ్గర ఉండిమరీ నిర్వహించారు ఈ వేడుకల్లో పాల్గొన్న దివ్యాంగులు ఆటపాటలతో,కేరింతలతో ఉల్లాసంగా గడిపారు.

# పార్లమెంట్ సమావేశంలో ప్రసాద్ పథకం నిధులు వివరాలను కోరిన ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** చట్టబద్ధమైన కనీస వేతనాన్ని రూపొందించడానికి స్పష్టమైన ఏకరీతి పద్ధతిని రూపొందించడానికి ప్రభుత్వం ఏదైనా చర్యలు చేపట్టిందా అని పార్లమెంట్ సమావేశాల్లో భాగముగా అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి సోమవారం ప్రశ్నించారు.

కనీస వేతనాల సవరణ సమీక్ష కోసం ఐదేళ్ల కాలవ్యవధిని మార్చడానికి ప్రభుత్వం ఏదైనా ప్రణాళికను కలిగి ఉందా అన్నారు. అలా అయితే, దాని వివరాలు, లేకపోతే దానికి గల కారణాలు కోరారు. తనిఖీ ప్రక్రియలో ట్రేడ్ యూనియన్ల పాత్రను పటిష్టపరచడం వంటి కనీస వేతన రేట్లను పాటించడాన్ని పర్యవేక్షించడానికి ప్రభుత్వం ఏదైనా యంత్రాంగాన్ని రూపొందించిందా అని అడిగారు. అలా అయితే, దానివివరాలు,కాకపోతే, దానికి గల కారణాలుఏమిటన్నారు.దీనికి

కార్మిక మరియు ఉపాధి కోసం రాష్ట్ర మంత్రి రామేశ్వర్ తెలి మాట్లాడుతూ కనీస వేతనాల చట్టం, 1948లోని సెక్షన్ 3(1) (బి) ప్రకారం, కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తమ సంబంధిత అధికార పరిధిలోని షెడ్యూల్డ్ ఉద్యోగాలలో నిర్ణయించిన కనీస వేతనాలను సమీక్షించాలని ఆదేశించిందన్నారు. ఐదు సంవత్సరాలకు మించని వ్యవధిలో మరియు అవసరమైతే కనీస రేట్లను సవరించండన్నారు. ఇటీవల, కనీస వేతనాల చట్టం, 1948లోని నిబంధనలు హేతుబద్ధీకరించబడ్డాయి మరియు వేతనాలపై కోడ్ చట్టం, 2019లో విలీనం చేయబడ్డాయి, పార్లమెంటు ఆమోదించింది అన్నారు.

అనంతరం పర్యాటకాన్ని బలోపేతం చేసేందుకు తీర్థయాత్రల అభివృద్ధి కోసం ప్రసాద్ పథకం కింద కేటాయించిన నిధుల వివరాలు ఎంపీ సత్యవతి పర్యాటక శాఖ ను కోరారు. ఆ సమయంలో అభివృద్ధి చేయబడిన/ పునరాభివృద్ధి చేయబడిన తీర్థయాత్రల వివరాలు అడిగారు.గత మూడు సంవత్సరాలు, రాష్ట్రం/యూటీ వారీగా ఈ పథకం పర్యాటక పరిశ్రమకు ప్రయోజనం చేకూర్చిందా అన్నారు. అలా అయితే, ఈ పథకం ద్వారా ఆకర్షించబడిన స్వదేశీ మరియు విదేశీ పర్యాటకుల సంఖ్యతో సహా దాని వివరాలు చెప్పాలన్నారు. దీనికి సమాధానంగా పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిమాట్లాడుతూ తీర్థయాత్రల అభివృద్ధి కోసం ప్రసాద్ పథకం కింద మంజూరు చేయబడిన నిధుల వివరాలు వెల్లడించారు. పర్యాటక మంత్రిత్వ శాఖ పర్యాటక గమ్యస్థానాలను సమగ్ర పద్ధతిలో ప్రోత్సహిస్తుందని మరియు సమగ్ర అభివృద్ధి, కమ్యూనిటీ ఆధారిత అభివృద్ధి, ఉపాధి కల్పన మొదలైన వాటి ద్వారా పర్యాటక పరిశ్రమకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. రాష్ట్రాల వారీగా దేశీయ పర్యాటక సందర్శనల వివరాలు మరియు 2018-2022లో విదేశీ పర్యాటక సందర్శనలు చెప్పారు. ప్రసాద్ పథకం కింద మంజూరైన నిధుల వివరాలను నివేదిక రూపములో అందించారు. గుంటూరు, విశాఖలో సింహాచల ఆలయం, శ్రీశైలం కు నిధుల కేటాయింపు వివరాలు చెప్పారు.

# సంతాన వేణు గోపాలస్వామి సన్నిధిలో తెలుగు బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం మరియు వనసమారాధన

అపూర్వ తెలుగు బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య కార్తీక వన సమారాధన, పురోహిత/స్మార్త విద్వత్ మహాసభ బ్రహ్మయజ్ఞం 600 మంది ఈ కార్యక్రమాన్ని విచ్చేయడం జరిగింది. కనులు విందుగా చిన్న తిరుపతి సంతాన వేణుగోపాల స్వామి సన్నిధిలో జరిగిన కార్యక్రమానికి మంచి స్పందన రావడంతో పాటు అక్కడ జరిగిన విషయాల్ని AB6 ఛానల్ తరపునుండి ప్రత్యేకంగా లైవ్ ఇచ్చి ఇతర భక్తులకు పురోహితులకు అర్చకులు కూడా అందించే విధంగా ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాక్య బ్రహ్మయుజ్ఞాన్ని చూపించడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నిటిని యామిజాల వారు అధ్వర్యంలో మరియు సమాఖ్య వ్యవస్థాపకులు నారాయణ మూర్తి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు తెన్నేటి సునీల్ శర్మ గారి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడవరపు లక్ష్మణరావు , పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు సుదర్శన దుర్గా బాబు , అతి ముఖ్యమైన అతిథులు గజల్ శ్రీనివాస్ , హైకోర్టు జడ్జి శంకర్ రావు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పేరి కామేశ్వరరావు , మరియు విశాఖపట్నం


బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌తో రాజేష్

నుండి ఉత్తరాంధ్ర పురోహిత మిత్ర వ్యవస్థాపకులు రాజేష్ కుమార్ శర్మ ,టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ విశాఖపట్నం మెంబర్ కోడూరి సుశీల, ఇతర ముఖ్యమైన వ్యక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మరియు ఆ కార్యక్రమానికి అనేకమంది రుత్వికులు కూడా పాల్గొనడం జరిగింది శ్రీ లక్ష్మీ హయగ్రీవ లలితా శ్రీ పీఠాధిపతులు దుర్గా బాబు మరియు సత్య శ్రీనివాస్ గారు రాష్ట్ర కోశాధికారి దీక్షితుల రామకృష్ణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పురాణం శేషు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పేరి కామేశ్వరరావు , డాక్టర్ కపిలవాయి రామశాస్త్రి సోమయాజి, మరియు వీరికి ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రహ్మణ సమాఖ్య తరపున చిరుసత్కారము తోపాటు వేదశ్రౌతస్వాధ్యాయ భాస్కర అను బిరుదు ప్రదానం చేయడం జరిగినది ఉత్తరాంధ్ర పురోహిత మిత్ర వ్యవస్థాపకుని అయినటువంటి ఏలూరు రాజేష్ కుమార్ శర్మ గారిని రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగినది. ఈ విజయానికి వెనుక ఉత్తరాంధ్ర పురోహిత మిత్ర సభ్యులందరి సహాయ సహకారాలు ఉన్నాయని అందువల్లే నాకు ఈ పదవీ లభించిందని మా సభ్యులకు కూడా ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమక్యలో వైజాగ్ స్టేట్ బాడీ మెంబర్లుగా నియమించాలని మా సభ్యులు కూడా ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమైక్య లో భాగస్వాములు చేయాలని వ్యవస్థాపకులైన నారాయణ మూర్తి ని మరియు రాష్ట్ర అధ్యక్షులు తెన్నేటి సునీల్ శర్మ ని మరియు యామజాల వారిని కోరడం జరిగింది.

# 9వ వార్డు ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చని ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** నర్సీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల 9వ వార్డు శాంతినగర్ అని పిలవబడే మెహర్ నగర్ ప్రాంతంలో, డ్రైనేజ్, సీసీ రోడ్డు నిర్మిస్తానని గడచిన మూడు సంవత్సరాలు క్రితం స్థానిక ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ వాగ్దానం చేసి నేటికీ కార్యరూపం దాల్చకపోవడంతో స్థానిక నివాసం ఉంటున్న ప్రాంతీయ కాకుండా అదే ప్రాంతంలో ఉంటున్న భారతీయ స్టేట్ బ్యాంక్ ఖాతాదారులు, స్థానిక వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

2019 వ సంవత్సరం 9వ వార్డులో నిర్మించిన మెహర్ బాబా మందిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ స్థానిక ప్రజల కోరిక మేరకు డ్రైనేజీ, సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు కానీ ఈనాటికి కూడా హామీ నెరవేర్చకపోవడంతో నిరాశపడుతున్నారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి డ్రైనేజ్, సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు.

# శివనామ స్మరణతో మారు మోగిన శివాలయాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భముగా పట్టణంలోని శివాలయాలని శివనామ స్మరణతోమారుమోగయి. తెల్లవారుజాము నుండి భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయాలకు తరలివచ్చారు. అలయాల్లో భక్తులు జమ్మి చెట్టుకు ప్రదర్శనలు చేసి ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించి స్వామివారికి పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయాలు అన్ని కిటకిటలాడాయి. ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. పలు స్వచ్ఛంద సంస్థలు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.వేల్పుల వీధి శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని కోటవీధిలో వెలసిన సర్వకామదాంబ సమేత శ్రీ భోగ లింగేశ్వర స్వామి ఆలయం మెయిన్ రోడ్ లో ఉన్న సిద్ధి లింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వేల్పుల వీధిలోనున్న కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం, స్వామి దేవస్థానం,సిద్ధి లింగేశ్వర దేవస్థానంలలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. భోలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు, చైర్మన్ నుదుటిపాటి తాతాజీ, ఈవో కీర్తి ఆదినారాయణ, ఆలయ కమిటీల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వ్రత పూజలు నిర్వహించిన ముత్యాల వెంకటేశ్వరరావు(ఎం వి ఆర్)



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దేవుని యందు అపారమైన భక్తి భావాలు కలిగిన వారు నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారని ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) తనయుడు ముత్యాల సతీష్, పేర్కొన్నారు. జిల్లాలోని మాడుగుల నియోజవర్గం పరిధి వీరవల్లి అగ్రహారం నందు ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వ్రతకల్ప కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.వి.ఆర్ తనయుడు ముత్యాల సతీష్, పాల్గొన్నారు. ఈ మేరకు గ్రామ ప్రజలు బాణాసంచాలతో, మేళ తాళాలతో, పూల వర్షం కురిపిస్తూ ఎంవిఆర్ కు స్వాగతం పలికి ఊరిలోకి తీసుకుని వెళ్లారు. దీనిలో భాగంగా ఎం వి ఆర్ ను చూసేందుకు పరిచయం చేసుకునేందుకు గ్రామ పెద్దలు, స్థానికులు ఎగబడ్డారు. ఎంతో సేవాగుణం కలిగిన వ్యక్తి తమ గ్రామానికి రావడం పట్ల గ్రామ ప్రజలంతా ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం స్వామివారి వ్రత పూజా కార్యక్రమాలను, అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆయన చేతుల మీద ప్రారంభించారు.ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ కు గజమాల వేసి, సాలువ కప్పి, జ్ఞాపకతో ఘనంగా గ్రామ పెద్దలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు, సంజు టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాల లో బిజెపి ఘనవిజయం

## బిజెపి చేనేత విభాగం అధ్యక్షులు తెడ్లపు అప్పారావు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు లో నాలుగు రాష్ట్రాలు ఫలితాలను ప్రకటించడం జరిగింది ఈ ఫలితాలలో మూడు రాష్ట్రాలలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించింది ఈ ఘన విజయానికి సహకరించిన ప్రజలకు ముందుగా అభినందనలు తెలియజేస్తున్నాను అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా గతంలో కన్నా ఎక్కువ సీట్లు సాధించడం జరిగింది. అలాగే ఓట్లు సాతాను కూడా పెంచుకోవడం జరిగింది అంతేకాకుండా బిజెపి అభ్యర్థి వెంకటరమణారెడ్డి 10 సంవత్సరాల సీఎం గా ఉన్న వ్యక్తి కెసిఆర్ నిప్రస్తుత సీఎం వ్యక్తి అనుకుంటున్నా రేవంత్ రెడ్డి పై విజయం సాధించి భారతీయ జనతా పార్టీ తన ఆధిక్యతను చూపించింది. ఇంత ఘన విజయానికి భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో అవలంభిస్తున్న ప్రజాస్వామ్య విధానాలు. దేశ అభివృద్ధికి ప్రపంచ దేశాలలో భారతదేశానికి ఇస్తున్న గౌరవానికి ఇది నిదర్శనం జీ 20 సదస్సుకు భారతదేశం అతిథ్యం ఇచ్చింది నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆర్టికల్ 370, త్రిపుల్ తలాక్ వంటి చారిత్రాత్మక నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. కరోనా టైంలో అగ్రరాజ్యమైన అమెరికాకు కూడా మనం కరోనా వ్యాక్సిన్ ను ఇవ్వగలిగాం. ఇలాగా ఎన్నో సంక్షేమ పథకాలు విజయం సాధించాయి .రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఇప్పుడు జరిగిన ఎన్నికల ఫలితాలు రుజువు చేస్తున్నాయని విశాఖ జిల్లా బిజెపి చేనేత విభాగం అధ్యక్షులు తెడ్లపు అప్పారావు పేర్కొన్నారు.

# వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో హుండీ చోరీ

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో గల రామచంద్రమ్మవారి కొండపై స్వయంభూ గా వెలిసిన వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణంలో ఉండటంతో పక్కనే తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్ లో స్వామి వారు గత కొంతకాలంగా పూజలందుకుంటున్నారు.

సోమవారం నాడు హుండీ చోరీకి గురైనట్టు గుర్తించిన పూజారి సుబ్రహ్మణ్యం ఆలయ సభ్యులకు తెలియపరచడంతో, గుడికి వెళ్లిన ఆలయ కార్యదర్శి ఎస్. సూర్యప్రకాష్ హుండీలో రూ.3000లు చోరీకి గురైనట్టు పట్టణ పోలీసులకు ఫిర్యాదుచేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.పాపినాయుడు తెలిపారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676